www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -284 మంగళవారం 20 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఆ దాడులు నేరస్థులు చేసినవే

### హిందువులపై దాడులు.. స్పందించిన బంగ్లాదేశ్ ప్రభుత్వం

వాటిలో మతపరమైన ఉద్దేశాలు లేవంటూ ప్రకటన

చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగినవారు చేసినవేనన్న బంగ్లాదేశ్

645 ఘఘటనల్లో 71 మతపరమైనవని వెల్లడి

50 ఘటనలపై కేసు నమోదు చేసినట్లు వెల్లడి






## సమ్మక్క-సారలమ్మ ప్రాకారాల ఆవిష్కరణ

### మేడారంలో మొక్కులు చెల్లించిన ముఖ్యమంత్రి

వరంగల్ **జజనవరి19 ప్రజావినికిడి**

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెలతో పాటు ప్రాకారాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఉదయం 6.57 గంటలకు మేడారం ప్రాకారానికి సీఎం మంత్రులు, తన కుటుంబ సభ్యులతో చేరుకున్నారు. వారికి ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయ వాయిద్యాలతో పాటు గుస్సాడి నృత్యంతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ గడి పూజారులు.. సీఎం, మంత్రులను గద్దెల వద్దకు ఆహ్వానించారు. తొలుత రూ.101 కోట్లతో నిర్మించిన మేడారం గద్దెలు, నూతన ప్రాకారం పునరుద్ధరణ పైలాన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సీఎం, తన మనువడితోపాటుమిగతా 2లో...





## ఫిరాయింపుల కేసులో స్పీకర్‌కు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ **జనవరి 19 :** పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్ పై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. కారు గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారని,మిగతా 2లో...

## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్

విమానాశ్రయానికి వెళ్లి స్వయంగా స్వాగతించిన ప్రధాని మోదీ

భారతీయ సంప్రదాయ ఉయ్యాలతో పాటు ప్రత్యేక కానుకల బహూకరణ

"నా సోదరుడు" అంటూ సోషల్ మీడియాలో ప్రధాని మోదీ పోస్ట్

ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు

న్యూఢిల్లీ **జజనవరి19 ప్రజావినికిడి**

భారత పర్యటనకు వచ్చిన యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఘన స్వాగతం పలికారు. ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి, ఢిల్లీ విమానాశ్రయానికి స్వయంగా వెళ్లి ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా లోక్ కల్యాణ్ మార్గ్‌లోని మిగతా 2లో...



## ట్రంప్‌తో ఢీ అంటే ఢీ

యూఎస్ ఉత్పత్తులపై రూ.10 లక్షల కోట్ల టారిఫ్‌లు

యూఎస్‌కు యూరప్ ప్రతీకార దెబ్బ..!-ఒక్క తాటిపైకి 27 దేశాలు

**న్యూయార్క్:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్ ఉన్మాదాన్ని ఎదుర్కోవడానికి యూరోపియన్ దేశాలు ముల్లును ముల్లుతోనే తీయాలనే పద్ధతిని ఎంచుకున్నాయి. యూరప్ దేశాల (ఈయూ)పై ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 10 శాతం పన్ను విధిస్తానన్నమిగతా 2లో...




## బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవం



ఉదయం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నబీన్

జేపీ నడ్డా పదవీ కాలం ముగియడంతో అనివార్యమైన ఎన్నిక

గత ఏడాది డిసెంబర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం

న్యూఢిల్లీ **జజనవరి19 ప్రజావినికిడి**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా మిగతా 2లో...

## ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

ఆదాయంతో పాటు విద్యుత్ ఆదా

బోనకల్లులో ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి

ఖమ్మం**జజనవరి19 ప్రజావినికిడి**

రాష్ట్రంలో ఒక సరికొత్త సోలార్ విప్లవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం ప్రతి ఇంటిని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమేనని అన్నారు. ఇకపై ప్రజలు విద్యుత్ శాఖకు బిల్లులు చెల్లించే రోజులు పోయి, విద్యుత్ శాఖే ప్రజలకు డబ్బులు చెల్లించే రోజులు వచ్చాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రావినూతల గ్రామం సాక్షిగా దీనికి భట్టి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అత్యంత భారీగా నిధులను వెచ్చిస్తోంది.మిగతా 2లో...



## కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కేటీఆర్ లేఖ

సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం

8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే

కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం




## అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు

నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ ఆదేశించాలి

పోలీస్ అధికారులకు హరీష్ రావు సూటి ప్రశ్న

హైదరాబాద్,**జజనవరి19 ప్రజావినికిడి**

నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్ నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. మిగతా 2లో...



## పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలొద్దు

తెలంగాణ హైకోర్టు విచారణ...

ఫిబ్రవరి 25కు వాయిదా




## హరీశ్‌రావుకు సిట్ నోటీసులు

ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

నేడు విచారణకు హాజరు కావాలన్న అధికారులు

హైదరాబాద్,**జజనవరి19 ప్రజావినికిడి**

రాష్ట్రంలో ప్రకంపనలు రేపుతోన్న ఫోన్‌ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకున్నది. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావుకు సిట్ అధికారులు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణ నిమిత్తం జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి హాజరు కావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. దీంతో ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుతో పాటు మరికొందరు అధికారులు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలను విచారించిన సిట్ అధికారులు తాజా నోటీసుతో తమ అస్త్రాలను బీఆర్ఎస్ అగ్రనేతలపై ఎక్కుపెట్టినట్టయ్యింది. గతంలో ఈ కేసుకు సంబంధించి ఐ ఛానెల్ సీఈఓ శ్రవణ్‌రావును విచారించిన మిగతా 2లో...



# కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కేటీఆర్ లేఖ

**సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష**

**పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం**

**8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే**

**కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం**

హైదరాబాద్, **జజనవరి19 ప్రజావినికిడి**
సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ÷క్లైను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. ÷ూష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు





**(మొదటి పేజి తరువాయి)**
రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేస్తుండగా, ఒక్క బోనకల్ మండల పరిధిలోనే 306 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులోనూ రావినూతల గ్రామంలోని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు కోసమే 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గమనార్హం. ఈ పథకం ద్వారా ప్రజలకు చేకూరే ఆర్థిక ప్రయోజనాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రతి కుటుంబం తమ ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెళ్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని, తమ అవసరాలకు వాడుకోగా మిగిలిన కరెంటును ప్రభుత్వానికి విక్రయించవచ్చు. ఇలా విక్రయించిన ప్రతి యూనిట్‌కు ప్రభుత్వం రూ. 2.57 పైసల చొప్పున నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. దీనివల్ల ప్రతి ఇంటికి ఏడాదికి సుమారు 15 వేల రూపాయల వరకు విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా మరో 5 వేల రూపాయల వరకు నగదు ఆదాయం లభిస్తుంది. అంటే ప్రతి ఏటా ఒక కుటుంబం సుమారు 20 వేల రూపాయల ఆర్థిక వెసులుబాటును పొందుతుంది. ఈ మొత్తాన్ని మహిళలు తమ పిల్లల చదువులకో లేదా ఇతర ఇంటి అవసరాలకో వాడుకోవచ్చని భట్టి విక్రమార్క సూచించారు. కేవలం గృహ వినియోగదారులకే కాకుండా, రైతులకు కూడా ఈ పథకం ద్వారా 'డబుల్ ధమాకా' లభించనుంది. పొలాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం తన సొంత ఖర్చుతో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తుంది. పంట లేని సమయంలో లేదా మోటార్లు వాడనప్పుడు కూడా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కలుగుతుంది. అంతేకాకుండా, ఈ సోలార్ ప్యానెళ్లను ఎనిమిది అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల వాటి కింద ఒక పక్కా షెడ్డు లాంటి వసతి ఏర్పడుతుంది. అక్కడ రైతులు పశువులను కట్టుకోవడానికి, వ్యవసాయ పరికరాలు దాచుకోవడానికి లేదా మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'గ్రీన్ ఎనర్జీ'ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతులు కూడా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పొలాల్లో చెత్తను కాల్చవద్దని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

# అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు

**(మొదటి పేజి తరువాయి)**
వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమీషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు. అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని నిలదీశారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమీషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు. ఇకపోతే బీఆర్ఎస్ జెండాలను కూల్చాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. బిడ్డా రేవంత్! బీఆర్ఎస్ జెండా గద్దెల జోలికొస్తే.. నీ గద్దె కూలడం ఖాయం, జాగ్రత్త అని హెచ్చరించారు. బీఆర్ఎస్ గద్దెలను కూల్చితే దుమ్ము.. దుమ్ము
అయిపోతావ్ అని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. హౌలా మాటలు బంద్ పెట్టి.. ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హితవు పలికారు.కేబినెట్‌లో రైతుబంధు, ఎరువులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ జరగలేదని హరీశ్‌రావు తెలిపారు. 20 లక్షల విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆటలాడుకుంటున్నాడని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ అప్పటి సీఎం అంజయ్యను అవమానించారని, ఆ అవమానంతోనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ భూస్థాపితం కావాలనే టీడీపీని నెలకొల్పారని తెలిపారు. కాంగ్రెస్ భూస్థాపితం చేయడానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్టీఆర్ పోరాడాడని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌కు మనశ్శాంతి కలగాలంటే కాంగ్రెస్ భూస్థాపితం కావాలన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదనే స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి టీడీపీ గురించి మాట్లాడుతున్నాడంటే బీజేపీతో అక్రమ సంబంధం ఉన్నట్టే కదా అని ప్రశ్నించారు.

## ఫిరాయింపుల కేసులో స్పీకర్‌కు సుప్రీం నోటీసులు

**(మొదటి పేజి తరువాయి)** వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డితో సహా పలువురు గతేడాదిజనవరిలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ తరువాత వాదనలు జరుగుతుండగానే మార్చి 18న బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పెషల్ లీవ్ పిటిషన్(సివిల్) దాఖలు చేశారు. ఇందులో దానం నాగేందర్ ని ప్రతివాదిగా చేర్చారు. ఈ అన్నీ పిటిషన్లపై గతంలో సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపి గత జులై 31 వరకు ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించారు. అయితేడ స్పీకర్ కార్యాలయం ఈ మూడు నెలల కాలం ముగించే సమయానికి మరింత సమయం కావాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది.మరోవైపు బీఆర్ఎస్ నేతలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్ సుప్రీం ధర్మాసనం విచారణ జరిపి నాలుగు వారాల సమయం ఇస్తూ, రెండు వారాల్లో ఫిరాయింపులపై పురోగతిపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. ఇదిలా ఉండగాడ గత సీజేఐ బెంచ్ ఆదేశాలను పాటించని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని ఆలేటి ఈనెల 11న సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వివరాలను పొందుపరిచారు. తాజాగా దానం నాగేందర్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను ఈ పిటిషన్‌లో ప్రస్తావించారు.తాను ఇంకా కాంగ్రెస్‌లోనే ఉన్నానని దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలను ఇందులో జోడించారు. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ఆలేటి తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సుప్రీం ఆదేశాలు పాటించని స్పీకర్ పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై జస్టిస్ ఏజీ మసీహ్ స్పందిస్తూ ఇతరులు (బీఆర్ఎస్) దాఖలు చేసిన పిటిషన్లతో ఈ ధిక్కరణ పిటిషన్ ను ట్యాగ్(జత) చేస్తున్నట్లు తెలిపారు. అలాగే స్పీకర్ కు నోటీసులు జారీ చేసింది. కాగా, ఈ పిటిషన్ పై మరోసారి మార్చి 9న విచారణ జరిపే అవకాశం ఉన్నట్లు సుప్రీంకోర్టు రిజిస్ట్రీ కేసుల జాబితాలో చేర్చింది.

## హరీశ్‌రావుకు సిట్ నోటీసులు

సమయంలో వెల్లడైన అంశాలను పరిగణనలోకి తీసుకొని హరీశ్‌రావును విచారించడానికి సిట్ అధికారులు రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది.ప్రస్తుతం సిట్‌కు నాయకత్వ వహిస్తున్న నగర పోలీస్ కమిషనర్ వి.సి సజ్జనార్ నేతృత్వంలోని అధికారుల బృందం హరీశ్‌రావును నేరుగా విచారించనున్నట్టు తెలిసింది. కాగా పంజాగుట్ట పోలీస్‌లో నమోదైన ఫోన్‌ట్యాపింగ్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇటీవలనే హరీశ్‌రావుకు ఊరటనిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అయితే సిట్ దర్యాప్తు జరుపుతున్న ఫోన్‌ట్యాపింగ్ విషయంలో మాత్రం అధికారులు హరీశ్‌రావు పాత్రకు సంబంధించి విచారణలో ఆచి తూచి అడుగులు వేస్తున్నట్టు సమాచారం. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుతో పాటు మరికొందరు అధికారులను విచారించిన సమయంలో ఫోన్‌ట్యాపింగ్‌కు ప్రేరణనిచ్చిన అప్పటి బీఆర్ఎస్ అగ్రనాయకులు ఎవరు అనే విషయమై దర్యాప్తు అధికారులు ఆరా కూడా తీశారు.ప్రస్తుతం హరీశ్‌రావును విచారణకు పిలిచిన అధికారులు.. అవసరమైతే శ్రవణ్‌రావు, ప్రభాకర్‌రావులను కూడా పిలిచి హరీశ్‌రావుతో కలిపి విచారించే అవకాశముందని తెలుస్తోంది. మరోవైపు సుప్రీంకోర్టు సైతం ప్రభాకర్‌రావుకు ముందస్తు బెయిల్ ఇచ్చినంత మాత్రానా అవసరమైతే పిలిచి, ఆయనను విచారించవచ్చు అని సిట్‌కు సూచించిన విషయం కూడా తెలిసిందే.

## బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవం

**(మొదటి పేజి తరువాయి)**
ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నితిన్ నబీన్ ప్రస్తుతం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఈ ఎన్నిక జరిగింది.నితిన్ నబీన్ (46) బీహార్ రాష్ట్రానికి చెందినవారు. ఆయనను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గత ఏడాది డిసెంబర్‌లో బీజేపీ ప్రకటించింది. ఆయనను పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వెలువడ్డాయి. నబీన్‌కు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపూర్ నుంచి నబిన్ నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

# ఆ దాడులు నేరస్థులు చేసినవే

**హిందువులపై దాడులు.. స్పందించిన బంగ్లాదేశ్ ప్రభుత్వం**

న్యూఢిల్లీ **జజనవరి19 ప్రజావినికిడి**
తమ దేశంలో హిందువులు, ఇతర మైనారిటీలపై జరుగుతున్న దాడులపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం స్పందించింది. తమ దేశంలో మైనారిటీలకు సంబంధించిన ఘటనల్లో చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగిన వ్యక్తులు చేసినవేనని, వాటిలో మతపరమైన ఉద్దేశాలు లేవని తెలిపింది. మైనారిటీలకు సంబంధించి గత ఏడాది 645 ఘటనలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆ దేశ తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ కార్యాలయం వివరాలు వెల్లడించింది.వాటిలో 71 ఘటనల్లో మతపరమైన కోణాలు ఉన్నట్లు పేర్కొంది. ఆలయాలపై దాడులకు సంబంధించి 38 ఘటనలు నమోదైనట్లు తెలిపింది. ఆ 71 ఘటనలకు సంబంధించి 50 అంశాల్లో పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడించింది. మిగిలిన 21 ఘటనలపై తగిన చర్యలు తీసుకున్నామని పేర్కొంది. నేరం ఏదైనా తీవ్రంగానే పరిగణిస్తున్నామని బంగ్లాదేశ్ స్పష్టం చేసింది.మరోవైపు, ఈ ప్రకటనను బంగ్లాదేశ్ హిందూ, బుద్ధిస్ట్, క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ తీవ్రంగా ఖండించింది. ఇలాంటి ప్రకటనలు నేరస్థులను ప్రోత్సహించి, వారికి శిక్షపడదనే భావనను కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. గత మూడు వారాల వ్యవధిలోనే 10 మందికి పైగా హిందువులు బంగ్లాదేశ్‌లో హత్యకు గురయ్యారు. దీంతో అక్కడి హిందువులు, ఇతర మైనారిటీల భద్రతపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ దాడులపై చర్యలు తీసుకోవాలని బంగ్లాదేశ్‌పై ఒత్తిడి తెచ్చిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది.

## సమ్మక్క-సారలమ్మ ప్రాకారాల ఆవిష్కరణ

తన ఎత్తు (82 కిలోలు) బంగారాన్ని (బెల్లం) వీరవనితలకు మొక్కులుగా సమర్పించారు. సమ్మక్క గద్దెల వద్దకు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి దంపతులకు మంత్రి సీతక్క నుదుట తిలకందిద్దారు. అనంతరం సీఎం దంపతులు సమ్మక్కకు సారెను సమర్పించారు. ఈ సందర్భంగా సమ్మక్క పూజారులు సీఎం దంపతులు, కుటుంబ సభ్యులు, మంత్రులకు కంకణాలు కట్టారు.అనంతరం సారలమ్మ గద్దె వద్దకు చేరుకొని సారెను సమర్పించి మొక్కులు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలన్నీ ఉదయం 7.30 గంటలకు ముగిశాయి. అనంతరం 8గంటలకు హెలికాప్టర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండ్రోజుల పర్యటన ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. ఈ పూజా కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, జి. వివేక్, జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, పి. సుదర్శన్‌రెడ్డి, విప్ డాక్టర్ రామచందర్‌నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, నాయిని రాజేందర్‌రెడ్డి, మురళీనాయక్, తెల్లం వెంకట్రావు, కోరెం కనకయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.
సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఉదయం 6.30 గంటలకే గద్దెల వద్దకు చేరుకోవడంతో అధికారులు ఎంత హడావుడి చేసినా ప్రాకారం రాతి స్తంభాలకు పూల అలంకరణను సకాలంలో పూర్తి చేయలేకపోయారు. ఒకవైపు సీఎం, మంత్రులు వస్తుండగానే వెనుక వైపు రాతి స్తంభాలకు పూల దండలు కడుతున్న పరిస్థితి కనిపించింది.

## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్

యూఏఈ అధ్యక్షుడికి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రధాని మోదీ భారతీయ సంస్కృతి, నైపుణ్యానికి ప్రతీకగా నిలిచే ప్రత్యేక కానుకలను అందజేశారు. గుజరాతీ కుటుంబాల్లో తరతరాలుగా బంధాలకు కేంద్రంగా ఉండే, చేతితో చెక్కిన అందమైన చెక్క ఉయ్యాల (ఝూలా)ను బహూకరించారు. యూఏఈ 2026ను 'కుటుంబ సంవత్సరం'గా ప్రకటించిన నేపథ్యంలో ఈ కానుకకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. దీంతో పాటు, కశ్మీర్‌కు చెందిన సుప్రసిద్ధ పష్మీనా శాలువాను తెలంగాణలో తయారైన వెండి పెట్టెలో పెట్టి అందజేశారు."నా సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. బలమైన భారత్-యూఏఈ స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన తెలియజేస్తోంది" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. యూఏఈ అధ్యక్షుడి తల్లి షేఖా ఫాతిమాకు కూడా పష్మీనా శాలువాతో పాటు, వెండి పెట్టెలో కశ్మీరీ కుంకుమపువ్వును బహూకరించారు.ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన రంగాల్లో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ పర్యటన ద్వారా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించనున్నారు. గత దశాబ్ద కాలంలో యూఏఈ అధ్యక్షుడు భారత్‌లో పర్యటించడం ఇది ఐదోసారి కావడం గమనార్హం.

# ట్రంప్‌తో ఢీ అంటే ఢీ

**(మొదటి పేజి తరువాయి)**
డోనాల్డ్ ట్రంప్ హెచ్చరికలను గనుక అమలు చేస్తే అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలకు సిద్ధం అవుతోన్నాయి. యూఎస్‌పై 93 బిలియన్ పౌండ్ల (108 బిలియన్ డాలర్లు) విలువైన అమెరికా వస్తువులపై టారిఫ్‌లు విధించేందుకు ఈయూ సంప్రదింపులు జరుపుతోంది.
ఇది భారత కరెన్సీలో రూ.10 లక్షల కోట్లకు సమానం కావడం విశేషం. ప్రధానంగా బోయింగ్ విమానాలు, అమెరికా తయారీ కార్లు, బోర్బన్ (వైన్) వంటి పారిశ్రామిక వస్తువులపై భారీగా సుంకాలు వేయాలని ఇయు లక్ష్యంగా చేసుకుంది.అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. అమెరికాపై టారిఫ్‌లతో పాటు అదనపు ఎదురుదాడి చర్యలను కూడా ఈయూ పరిశీలిస్తోంది. అయితే ముందుగా దౌత్యపరమైన పరిష్కారం కోసం ప్రయత్నాలు చేస్తోంది. ట్రంప్‌ను వాణిజ్యంగా ఎదుర్కోవడానికి వీలుగా ఇయులోని 27 దేశాల ప్రతినిధులు ఆదివారం సమావేశమయ్యారు.అమెరికాపై సాధ్యమైనంత వరకు ప్రతీకార చర్యలను తీసుకోవడానికి ఈ వారం చివరలో మరోమారు బ్రస్సెల్స్‌లో ఈయూ నేతలు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇయు కూటమిలోని దేశాలన్నీ డెన్మార్క్ గ్రీన్‌ల్యాండ్‌కు మద్దతుగా ఐక్యంగా ఉన్నాయని యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోని యో కోస్టా ఆదివారం ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో స్పష్టం చేశారు. "ఏ రకమైన ఒత్తిడి నుంచైనా తమని తాము రక్షించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం" అని ఆంటోనియా కోస్టా పేర్కొన్నారు.డానిష్ స్వయంప్రతిపత్తి భూభాగ మైన గ్రీన్‌ల్యాండ్‌లో నాటో సైనిక విన్యాసాలను ప్రారంభిస్తామని ఇయులోని ఎనిమిది దేశాలు ప్రకటించడంతో ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికాకు విక్రయించేలా ఈయూ అంగీకరించాలని లేదంటే ఫిబ్రవరి 1 నుంచి ఎనిమిది యూరోపియన్ దేశాల వస్తువులపై 10 శాతం టారిఫ్ విధిస్తానని, జూన్ నాటికి అది 25 శాతానికి పెరుగుతుందని ట్రంప్ శనివారం మరింత కవ్వింపు ప్రకటనను చేశారు. దీనిని ఇయు మరింత సవాల్‌గా తీసుకుందని తెలుస్తోంది.

## పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలొద్దు

**తెలంగాణ హైకోర్టు విచారణ...**

**ఫిబ్రవరి 25కు వాయిదా**

హైదరాబాద్,**జజనవరి19 ప్రజావినికిడి** కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్, హరీష్ రావ్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు. ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ కౌంటర్‌కు పిటిషనర్లు రిప్లై÷ల్ చేశారు. రిప్లైకు ప్రభుత్వం రిటన్ సబ్మిషన్ ఇచ్చేందుకు సమయం కావాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. ఫిబ్రవరి 20లోపు లిఖితపూర్వకమైన సబ్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. అప్పటి వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 20 జనవరి 2026

# చీకటి రహదారికి శాశ్వత వెలుగులు..

## భద్రత,వ్యాపారం, సౌందర్యానికి ఊతం..

### షాద్ నగర్ చౌరస్తా నుండి అన్నారం వై జంక్షన్ సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్..



**ప్రజావినికిడి ,(షాద్ నగర్):** షాద్‌నగర్ పట్టణానికి నూతన రూపు వచ్చింది.పట్టణ ముఖ్య కూడలి నుంచి అన్నారం వై జంక్షన్ వరకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) నిధులతో రూ.90 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ రహదారి వెంబడి నెలకొన్న చీకటిని తొలగిస్తూ పట్టణానికి భద్రత,అందం, అభివృద్ధికి కొత్త దిశ చూపించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటివరకు రాత్రి వేళ ఈ ప్రధాన రహదారిపై ప్రయాణం అంటేనే భయం.సరైన వెలుతురు లేక ప్రమాదాలు,చోరీలు, ఆకతాయిల బెడద పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఇప్పుడు సెంట్రల్ లైటింగ్ వెలుగులతో రహదారి మొత్తం స్పష్టంగా కనిపిస్తుండటంతో వాహనదారులు,ద్విచక్ర వాహనదారులు నిర్భయంగా ప్రయాణం చేస్తున్నారు.రోడ్డు ప్రమాదాల అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని ట్రాఫిక్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.రాత్రి వేళ బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నుంచి ప్రజలుశ్రీ బయటపడ్డారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు నిశ్చింతగా రాకపోకలు సాగించగలుగుతున్నారు.ఆకతాయిల బెడద తగ్గడంతో భద్రతాభావం పెరిగిందని స్థానికులు చెబుతున్నారు.ఈ రహదారి వెంబడి ఉన్న దుకాణాలు, హోటళ్లు,వ్యాపార సముదాయాలకు సెంట్రల్ లైటింగ్ వరంగా మారింది. రాత్రి వేళ కూడా వినియోగదారుల రాక పెరుగుతుండటంతో వ్యాపారం జోరందుకుంటోందని వ్యాపారులు తెలిపారు.దీంతో స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు ఊపు రానుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

**పట్టణ సౌందర్యం పెరిగింది**

సెంట్రల్ లైటింగ్ వల్ల షాద్‌నగర్ పట్టణానికి ఆధునిక నగరాల తరహా రూపు వచ్చింది.రాత్రివేళ రహదారి వెలుగులతో మెరిసిపోతూ నగర సుందరీకరంగా తలపిస్తోందని యువత అభిప్రాయపడుతోంది.పట్టణానికి వచ్చే సందర్శకులపై మంచి ముద్ర పడుతోందని పలువురు పేర్కొన్నారు.ఈ లైటింగ్ వ్యవస్థలో ఆధునిక ఎల్‌ఈడి దీపాలను వినియోగించడం వల్ల విద్యుత్ వినియోగం తగ్గి మున్సిపాలిటీపై ఆర్థిక భారం తగ్గనుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం శ్రీశైలం గౌడ్, కృష్ణా రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి,కొప్పునూరి ప్రవణ్,సర్వర్ పాషా, మసూద్ ఖాన్, కోన దేవయ్య, పెంటయ్య, మాధవులు యాదవ్, నీరటి వాసు,తుపాకుల శేఖర్,మనీష్, గంగమోని సత్తయ్య, పాషా,అర్జున్ లక్మన్,భాస్కర్ గౌడ్, కిరణ్, చందు,ముబారక్ అలీ ఖాన్, షఫీద్దిన్,రవితేజ, జగదీశ్వర్, కరుణాకర్, మహబూబ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# 3టీ టీవీ న్యూస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన షాద్ నగర్ ఫ్యూచర్ జోన్ డీసీపీ శిరీష

### ప్రజా సమస్యలకు గొంతుకగా 3 టీ టీవీ. ఏసిపి లక్ష్మీనారాయణ




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పట్టణ కేంద్రంలోని నియోజకవర్గ ఇన్‌చార్జ్ 3టి టీవీ రిపోర్టర్ వానరాశి జగన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను షాద్నగర్ ఫ్యూచర్ జోన్ డీసీపీ శిరీష, ఏసీపీ లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ విజయ్ కుమార్‌లు ఘనంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డీసీపీ శిరీష మాట్లాడుతూ,3టి టీవీ ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చే వేదికగా నిలుస్తోందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ స్థాయి వరకు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలును ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.3టి టీవీ ఇలాంటి బాధ్యతాయుత పాత్రను కొనసాగించడం అభినందనీయమన్నారు.ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో పాటు మీడియా కూడా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాల్లో 3టి టీవీ ముందుండటం సంతోషకరమన్నారు.పట్టణ సీఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ,సత్యనిష్ఠమైన వార్తలతో ప్రజల్లో నమ్మకం సంపాదించుకోవడమే నిజమైన జర్నలిజమని అన్నారు.త్రీటి టీవీ అదే బాటలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో 3టి టీవీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, జర్నలిస్టులు మల్చలం రమేష్,దిర్శనం శంకర్,పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో 3టి టీవీ న్యూస్ మరింత ప్రగతిపథంలో సాగాలని అందరూ శుభాకాంక్షలు తెలిపారు.

# రక్త దానానికి యువత ముందుకు రావాలి

### : తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా..



**ప్రజా వినికిడి, (హైదరాబాద్ ) :** రక్త దానానికి యువత ముందుకు రావాలని తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా పిలుపునిచ్చారు. అగర్వాల్ సమాజ్ అత్తాపూర్ శాఖ ఆధ్వర్యంలో బీబీఆర్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో, శ్రీ విద్యా నికేతన్ స్కూల్ సహకారంతో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు సత్యనారాయణ జీ ఫోగ్లా, ఉపాధ్యక్షులు నందా అగ్రవాల్, మంత్రి అశోక్ జాలన్, సహమంత్రి అంకుర్ బంసల్, సలహాదారు రామావతార్ గుప్తా, మనోజ్ గోయల్, మనీష్ అగ్రవాల్, సభ్యులు హనుమాన్ ప్రసాద్ భాల్వాలే, సంజయ్ గోయల్ భాల్వాలే, సభ్యులు అభిషేక్ అగ్రవాల్, గోవింద్ రాజ్ అగ్రవాల్,లోకేష్ పిట్టి, శ్యామ్ అగ్రవాల్, సురేష్ మోడీ,సునీల్ భూత్,సునీల్ కుమార్ సంఘీ ముందుగా మహారాజ్ శ్రీ అగ్రసేన్ జీకి పూజా అర్చనలు నిర్వహించారు. అనంతరం రక్తదాన కార్యక్రమం ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా ,మంత్రి వికాస్ కేశన్ హాజరై, రక్తవీరులైన రక్తదాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ రక్తదాన సర్టిఫికెట్లు అందజేశారు. వారు తమ ప్రసంగంలో నేటి ఆరోగ్య సమస్యల కాలంలో రక్తదాన ప్రాముఖ్యతను వివరించి, అత్తాపూర్ శాఖను ప్రశంసిస్తూ ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అగ్రవాల్ సమాజ్ తెలంగాణ పూర్వ అధ్యక్షులు మనీష్ అగ్రవాల్,రాకేష్ జాలన్,ఆశిష్ దోచానియా, రాజేంద్ర జాలన్ తదితరులు హాజరయ్యారు. శిబిరంలో మొత్తం 54 యూనిట్ల రక్తం సేకరించారు. రక్తదాతల్లో నారి శక్తి, అభిషేక్ అగ్రవాల్ ప్రయత్నాల వల్ల బెంగాలీ ఫ్రెండ్స్ అసోసియేషన్, బంజారా హిల్స్ నుంచి ప్రత్యేక సహకారం లభించిందనీ పేర్కొన్నారు.

# జేపీ దర్గా అభివృద్ధికి 12 కోట్లు మంజూరు

### వక్ఫ్ బోర్డు భవనం, బస్టాండ్,రోడ్ల నిర్మాణం






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కొత్తూరు మండలం జహంగీర్ పీర్ దర్గా సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. హెచ్‌ఎండిఏ నిధుల కింద రూ.12 కోట్లను మంజూరు చేసినట్లు ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు.ఫేస్ వన్ నిధుల ద్వారా ఈ రూ.12 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఇందులో బస్టాండ్ సౌకర్యం, వక్ఫ్ బోర్డు భవన నిర్మాణం,అండర్ డ్రైనేజ్,సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు చైర్మన్ సయాద్ అజ్మత్ ఉల్లా ఉసేని మాట్లాడుతూ,బస్టాండ్ నిర్మాణానికి రూ.5 కోట్లు,సీసీ రోడ్లకు రూ.2 కోట్లు 47 లక్షలు, ఆఫీస్ కాంప్లెక్స్‌కు రూ.50 లక్షలు,ఆఫీస్ బిల్డింగ్‌కు రూ.50 లక్షలు,మల్టీ పర్పస్ హాల్‌కు రూ.50 లక్షలు, జేపీ దర్గా నుంచి ఇమూల్ నర్వ రోడ్డుకు రూ.2 కోట్లు 70 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.

ఈ పనులన్నీ త్వరలో ప్రారంభం కానున్నాయని చెప్పారు. జేపీ దర్గా పరిసర ప్రాంత ప్రజలు ఈ అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,భవిష్యత్తులో జేపీ దర్గా అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తాం.దర్గా పరిసర ప్రాంతాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మత పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో మాదిగ సర్పంచ్-ఉప సర్పంచుల ఘన సన్మానం



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** జనవరి 22వ తేదీన మాదిగ సర్పంచ్-ఉప సర్పంచ్ ల ఘన సన్మానం,తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం 8వ ఆవిర్భావ సభ అలాగే మాదిగ డైరీ 2026 7వ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించడం జరుగుతుందని టీపీపీసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ హెచ్ ఆర్ మోహన్ హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా,ఎస్సీ డెవలమ్మెంట్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరు కానున్నట్టు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మాదిగలకు అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకుందని తెలిపారు.రాజీవ్ యువ వికాస్, అంబేద్కర్ అభయ హస్తం లబ్దిదారులను ఎంపిక చేసి వారికి అవసరమైన ట్రేనింగ్ ఇప్పించి నిధులను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. జనవరి 22వ తేదీన జరిగే కార్యక్రమానికి ఎస్సీ,ఎస్టీ,బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్,ఎంఐసీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బక్క నర్సింహ,తెలంగాణ దండోర గౌరవాధ్యక్షులు శివ కుమార్,కాంగ్రెస్ నాయకులు కేవై మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలను నివారించడంలో యువత ప్రధాన పాత్ర కీలకం.

### రోడ్డు ప్రమాదాలపై అవగాహన అవసరం. -రహదారి భద్రతా నిబంధనలపై విద్యార్థులతో కలసి ప్రతిజ్ఞ.

### హాజరైన పట్టణ సీఐ విజయ్ కుమార్,ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్. -మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్,ప్రిన్సిపాల్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు ఏర్పాటు..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):** విద్యార్థులలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచి, ప్రాణాలను కాపాడటం,సురక్షితమైన,బాధ్యతాయుతమైన డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించి,ప్రమాదాలను అరికట్టాలనేది ప్రధాన లక్ష్యం అన్నారు పట్టణ సీఐ విజయ్ కుమార్,ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు...జాతీయ రోడ్డు భద్రతా అరైవ్ లైవ్-2026 మాసోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల,పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ సర్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,విద్యార్థులు డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు.వేగానికి సంబంధించిన ప్రమాదాల ప్రభావాన్ని తగ్గించడానికి సమర్థవంతమైన వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాన్నారు.సీట్ బెల్టు,హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినా ప్రాణనష్టం ఉండదన్నారు.మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడం కోసమే రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు అన్నారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వల్ల వాహనాలు నడిపే వారు,రోడ్డుపై వెళ్లే వారు క్షేమంగా ఉంటారని చెప్పారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్...ప్రమాదాలను నివారించడంలో పోలీసులకు మద్దతు ఇస్తూ ట్రాఫిక్ యోధులుగా ప్రతిఒక్కరూ మారాలని సూచించారు.రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని గుర్తు చేశారు.రహదారి భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సర్వేశ్వర రెడ్డి,పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పరమేశ్వర్,ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ అధికారులు,ట్రాఫిక్ పోలీసులు,జూనియర్ కాలేజీ స్టాఫ్,విద్యార్థులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు వ్యతిరేకం కాంగ్రెస్ పార్టీ

## ఎమ్మెల్యే పూల్ సింగ్ ను బహిరంగంగా ఉరి తీయాలి. - బిజెపి నాయకురాలు ఎం.రాజేశ్వరి..

**ప్రజావినికిడి,(మెట్టుగూడ):** అణగారిన వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి వ్యతిరేఖమని అందుకే మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే పూల్ సింగ్ బరయ్య బీసీ ఎస్సీ ఎస్టీ మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బహిరంగంగా ఉరితీయాలని బిజెపి ఓబీసీ మోర్చా రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఆదివాసి కమ్యూనిటీలలో అందగత్తెలు ఉండరని అయినా వారిపై లైంగిక దాడులు జరుగుతున్నాయి ఎందుకంటే వారితో సంభోగం జరిపితే తీర్థయాత్రలకు వెల్లితే వచ్చేంత పుణ్యఫలం దక్కుతుందని పురాణాల్లో రాసిఉందని కాబట్టి తీర్థయాత్రకు వెళ్లలేని వారు అందుకు ప్రత్యామ్నాయంగా ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలపై లైంగిక దాడులు చేస్తున్నారని వ్యాఖ్యానించడం యావత్ మహిళా లోకానికే అవమానకరమని స్త్రీని దేవత రూపంలో చూసే భారతదేశంలో ఇలాంటి దుర్మార్గులు ఉండడం సిగ్గు చేటని అన్నారు.అంతే కాకుండా



అసలు మహిళల అనుమతి లేనిదే మానభంగాలు జరగవని అత్యాచారం జరిగే సమయంలో మహిళలు కూడా అందుకు సహకరిస్తున్నారని చేసిన వ్యాఖ్యలు కోట్లాది మహిళల హృదయాలను గాయపరిచాయని అన్నారు.వస్త్రధారణ విషయంలో నటి అనసూయ చేసిన వ్యాఖ్యలకు మద్దతు తెలిపిన మహిళా సంఘాలు,మహిళా కమిషన్, దళిత సంఘాలు,క్యాండిల్ ర్యాలీలు చేసేవాళ్లు తుక్డే తుక్డే గ్యాంగుల నోర్లు ఎందుకు మూతపడ్డాయని వీరంతా ఎమ్మెల్యే పూల్ సింగ్ విషయంలో ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేముల రోహిత్ దళితుడని అతనికి జరిగిన కుల వివక్ష పై చట్టం తీసుకువస్తావన్న ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దేశంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ మహిళలను కించపరిచేలా సొంత పార్టీ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.ఎమ్మెల్యే పూల్ సింగ్ శాసనసభ సభ్యత్వాన్ని వెంటనే రద్దుచేసి కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపించి సత్వర విచారణ జరిపించి శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు..

# మానవత్వం మరణిస్తే సమాజానికే ప్రమాదం

### డాక్టర్ ముబషిర్ అహ్మద్

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
మానవత్వం మరణిస్తే సమాజానికి ప్రమాదమని జమాతే ఇస్లామీ హింద్ హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ ముబషిర్ అహ్మద్ అన్నారు.సమాజంలో పెరుగుతున్న విద్వేషం, అమానవీయ ఘటనలకు వ్యతిరేకంగా జనవరి 18 నుండి 31 వరకు పది రోజుల పాటు నిర్వహించనున్న 'మానవత్వాన్ని కాపాడుకుందాం' ప్రచార ఉద్యమాన్ని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముబషిర్ మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలకే నిండు ప్రాణాలను బలితీసుకుంటున్న ఘటనలు సమాజాన్ని కలచివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక అమాయక ప్రాణాన్ని తీయడం అంటే సమస్త మానవాళిని అంతం చేయడమేనని అన్నారు.




క్షణికావేశానికి లోనై కత్తి పట్టడం పౌరుషం కాదని,ఆగ్రహాన్ని నిగ్రహించుకుని తోటి మనిషిని ప్రేమించడమే అసలైన ధైర్యమని కొనియాడారు.నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.డ్రగ్స్ ఇతర వ్యసనాలు యువతలో విచక్షణా జ్ఞానాన్ని నశింపజేస్తున్నాయని, వీటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. యవ్వనం అనేది దేవుడు ఇచ్చిన పవిత్రమైన బాధ్యత అని,దాన్ని సమాజ నిర్మాణానికి ఉపయోగించాలని యువతకు హితవు పలికారు.సమాజంలో మార్పు రావాలంటే అది వ్యక్తిగత క్రమశిక్షణతోనే సాధ్యమని డాక్టర్ ముబషిర్ స్పష్టం చేశారు. కుటుంబ వ్యవస్థ బలోపేతం కావాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తుల కంటే సంస్కారాన్ని వారసత్వంగా ఇవ్వాలని కోరారు. "ఒక జాతి తనను తాను మార్చుకోనంత వరకు దేవుడు ఆ జాతి స్థితిని మార్చడు" అన్న దివ్య ఖురాన్ వాక్యాన్ని గుర్తు చేశారు. మనం విడిపోతే విచ్ఛిన్నం అవుతాం.కలిస్తేనే నిర్మాణం జరుగుతుంది. విద్వేషపు గోడలను కూల్చివేసి, ప్రేమతో మానవత్వపు వంతెనలు నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ 10 రోజుల ఉద్యమంలో భాగంగా నగర వ్యాప్తంగా అవగాహన సదస్సులు,కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు తదతితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ ఉద్యాన వర్సిటీ ప్రతిష్టను దెబ్బతీస్తే సహించేది లేదు

## నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య ,కార్యదర్శి చెంచు రామయ్య

**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): జనవరి 19,**
కొండా లక్ష్మణ్ బాబూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకాల కోసం ఇచ్చిన ఉద్యోగం నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వర్సిటీ నాన్ టీచింగ్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య, కార్యదర్శి చెంచు రామయ్య,తీవ్రంగా ఖండించారు.కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్టను భంగం కలిగించేందుకు ప్రయత్నించడం తీవ్రంగా ఖండనీయం అని వారు తీవ్రంగా మండిపడ్డారు.గత 12 సంవత్సరాలుగా ఒక్క నియామకం కూడా జరగని పరిస్థితుల్లో, డాక్టర్ దండ రాజిరెడ్డి ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వంతో మాట్లాడి 79 అసిస్టెంట్



ప్రొఫెసర్ 17 ప్రొఫెసర్ 44 అసోసియేట్ ప్రొఫెసర్ల నియామ కోసం అనుమతి తీసుకుని నోటిఫికేషన్ విడుదల చేశారని అన్నారు.అధ్యాపక పోస్టులను తీసుకువచ్చి విశ్వవిద్యాలయ అభివృద్ధికి బలమైన పునాది వేశారని స్పష్టం చేశారు.అలాంటిది నోటిఫికేషన్ జీర్ణించు కోలేక,స్వార్థ



ప్రయోజనాలతో కొందరు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తూ యూనివర్సిటీ గౌరవాన్ని దెబ్బతీయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మకూడదని, పేర్కొన్నారు. పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో నోటిఫికేషన్ విడుదల చేయడాన్నే వక్రీకరించి అసత్య ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా వారు తీవ్రంగా మండిపడుతున్నారు. పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించాల్సిన సమయంలో యువ శాస్త్రవేత్తల భవిష్యత్తుతో చెలగాటం ఆడేలా కావాలనే తప్పుడు ప్రచారాలు చేయడం మన్నించరాని నేరమని స్పష్టం చేశారు. విద్యార్థుల అకాడమిక్ అభివృద్ధిని అడ్డుకునే ఈ రకమైన నీచ కుట్రలను తక్షణమే నిలిపివేయాలని, కోరారు. లేనిపక్షంలో సంబంధితులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని నాన్‌టీచింగ్ అసోసియేషన్ సభ్యులు హెచ్చరించారు. బోర్డు సభ్యులు వైస్ ప్రెసిడెంట్ కే.రాజేశ్వరి,వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ. అపర్ణ,కోశాధికారి ఎస్.రాజు అసోసియేషన్ సభ్యులు తదితరులు ఈ సమావేశాలు పాల్గొన్నారు.

# జీరో డిగ్రీ కేఫ్ ను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా





**ప్రజావినికిడి,(నాగోల్):జనవరి,19** నాగోల్ డివిజన్ పరిధిబండ్ల గూడ లోని ఆనంద్ నగర్ లో మొహమ్మద్ నయాజ్ అహ్మద్ ఏర్పాటు చేసిన జీరో డిగ్రీ కేఫ్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ,రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్త, ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఇలాంటి వ్యాపారాలు మరింత విస్తరించాలని, స్థానికంగా నాణ్యమైన ఆహారం అందుబాటులోకి రావడం ఆనందకరమని తెలిపారు.కేఫ్ నిర్వాహకులను అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త "చిల్డ్ వైబ్స్, సిజ్లింగ్ బైట్స్" అనే నినాదంతో ప్రారంభమైన ఈ కేఫ్ ప్రజలకు మంచి అనుభూతిని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాగోల్ సీఐ మొహమ్మద్ మక్బూల్ జానీ,ఎస్ఐ రమేష్, మొహమ్మద్ ఇస్మాయిల్, మొహమ్మద్ నజీమా మొహమ్మద్ నస్రీన్, మొహమ్మద్ నయీమ్స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండరును ఆవిష్కరించిన స్పీకర్



**ప్రజావినికిడి, (నాంపల్లి) :** తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా యూనిట్ 2026 నూతన సంవత్సర డైరీ-క్యాలెండర్‌ను తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన నివాసంలో ఆవిష్కరించారు. టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారమ్ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్), అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్, ఎం.సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. కేంద్ర సంఘం అధ్యక్షులు మారమ్ జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులకు కరువు భత్యం (డీఏ) విడుదల చేసినందుకు స్పీకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఇతర పెండింగ్ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) హైదరాబాద్ జిల్లా, సిటీ బ్రాంచ్ యూనిట్‌లకు కేటాయించిన స్థలాల అంశాన్ని స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పీకర్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అన్ని సమస్యలను దశలవారీగా త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. యూనియన్లకు భూమి కేటాయింపు ప్రక్రియను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న తమ యూనియన్ కార్యకలాపాలను డైరీ రూపంలో తీసుకురావడం సంతోషంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ అతిథులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర క్లాస్-ఈ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్, సిటీ బ్రాంచ్ అధ్యక్షులు కె.శ్రీకాంత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ కిషన్, కేంద్ర సంఘం నాయకులు కొండల్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, శైలజ,హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్. రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు జె. బాల్‌రాజ్,ఒమర్ ఖాన్,ఖలీద్ అహ్మద్, బి.శంకర్,వైదిక్ శస్త్ర, ముఖీమ్ ఖురేషి, ఏ.వి.శ్రీధర్,మాజీ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, ఏపీఆర్‌వో మహమ్మద్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.ద

# గ్రేలిసియస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ప్రజావినికిడి,(వనస్థలిపురం): జనవరి,19,** జమీల్ వారి పుత్రుడు జావెద్ వనస్తలిపురంలో కొత్తగా ఏర్పాటు చేసిన గ్రేలిసియస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన గౌరవ ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగొని లక్ష్మీప్రసన్న గౌడ్,వనస్తలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మధు గౌడ్, జగన్నాథ్,రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# 6 ఎకరాల భూమిని కాపాడిన హైడ్రా

## మేడ్చల్ జిల్లా కాచవాని సింగారంలో ప్రభుత్వ భూమి కబ్జా

**ఆక్రమించి ప్లాట్లు వేసిన నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల అధినేత**

**భూమిని స్వాధీనం చేసుకొని కంచె వేసిన హైడ్రా అధికారులు**



**హైదరాబాద్ సిటీ/ ఘట్‌కేసర్ రూరల్, ప్రజావినికిడి**
మేడ్చల్ జిల్లా పోచారం డివిజన్ కాచవానిసింగారం రెవెన్యూ పరిధిలో నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల అధినేత నల్ల మల్లారెడ్డి ఆక్రమించిన ప్రభుత్వ భూమిని హైడ్రా విడిపించింది. సర్వే నం.66లో కబ్జాకు గురైన 6.12 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా అధికారులు సోమవారం కంచె ఏర్పాటుచేశారు. ఈ భూమిని నల్ల మల్లారెడ్డి ఆక్రమించి, 50 ప్లాట్లు వేసి విక్రయించారని గతంలో హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా, సర్వే విభాగం అధికారులు సర్వే చేసి అది ప్రభుత్వ భూమేనని నిర్ధారించారు. సోమవారం ఉదయం కంచె వేసి, అది ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా అధికారులతో నల్ల మల్లారెడ్డి వాగ్వాదానికి దిగారు. అది తన పట్టా భూమి అని, ఆ భూమిలోకి రావొద్దని కోర్టు ఆర్డర్లున్నా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కోర్టుకు వెళ్లి న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. కాగా, ఏడాది క్రితం దివ్యనగర్ లే అవుట్‌లో రోడ్డుకు అడ్డుగా నల్ల మల్లారెడ్డి నిర్మించిన గోడలనూ అధికారులు కూల్చివేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# పార్టీ వ్యవహారాలపై కవిత వేగంగా అడుగులు

## పలువురు ప్రముఖులతో వరుస భేటీలు -వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో సమాలోచనలు

హైదరాబాద్,**జజనవరి19 ప్రజావినికిడి** : వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. ఇప్పటికే ఆమె ఆ దిశగా కసరత్తు మొదలు పెట్టారు. బలమైన శక్తిగా తిరిగి వస్తానంటూ ఆమె మండలిలో భావోద్వేగ ప్రసంగం చేశారు.

తెలంగాణ జాగృతినే పార్టీ మార్చి ముందుకు వెళ్లాలన్న సమాలోచనలు చేస్తున్నారు. సొంత పార్టీని స్థాపించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని ఆమె నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్‌తో కవిత వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 60 రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రశాంత్ కిశోర్ హైదరాబాద్ వచ్చి.. కవితతో భేటీ అయినట్లు సమాచారం.

సంక్రాంతి పండగ వేళ.. హైదరాబాద్‌లో కవిత, పీకేలు సమావేశమయ్యారని తెలుస్తోంది. . ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల కోసం పార్టీ




ఏర్పాటు.. తమ పార్టీని ప్రజలు ఓన్ చేసుకోవడం.. ప్రజల కోణంలో ఎలా పనిచేయాలనే అంశంతో పాటు వివిధ అంశాలపై ప్రశాంత్ కిశోర్‌తో కవిత సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఇక పార్టీ విధానాల రూపకల్పన కోసం ఇప్పటికే 50 కమిటీలతో కవిత అధ్యయనం చేయిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పరిరక్షణ కోసం పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో కవిత వేగం పెంచిన విషయం విదితమే. ఇప్పటికే ప్రజల్లోకి వెళుతూ బిఆర్ఎస్‌ను దునుమాడుతున్నారు. తండ్రి కెసిఆర్ పాలనపై విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పైనా విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత క్రియాశీలక పాత్ర పోషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అదే సమయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నాటి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కవిత గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే స్థానం నుంచి మళ్లీ బరిలో దిగి.. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. టీఆర్ఎస్ తరఫున కవితను శాసనమండలికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ పంపారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా కవిత ప్రజల్లోకి వెళ్లారు. జనం బాట పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ.. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలపై ప్రభుత్వాన్ని ఆమె నిలదీస్తున్న విషయం విదితమే. సొంత పార్టీ స్థాపించడం ద్వారా.. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ రాజకీయ పార్టీలకు బలమైన పోటీగా నిలవాలని కవిత భావిస్తున్నారు. అందుకోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నారామె. ఈ నేపథ్యంలో ఇలా ప్రశాంత్ కిశోర్‌తో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు.గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ తెలంగాణలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించారు. అప్పట్లో ప్రశాంత్ కిశోర్‌తో కేసీఆర్ పలుమార్లు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. కానీ ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన సంగతి తెలిసిందే. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో మళ్ళీ బిఆర్ఎస్‌కు అధికారం కల్ల అని తెలిసిపోయింది. దీంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన కవిత సొంత ఎజెండతా రాజకీయాలు సాగిస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు లక్ష్యంగా పోరాటం చేస్తున్నారు.

# 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం

**జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరా సమావేశంలో ప్రసంగించిన సీఎం చంద్రబాబు**

**ఎన్నికల విజయంలో ఎన్నార్టీలు, జనసేన, బీజేపీల పాత్ర కీలకమని వెల్లడి**

**టెక్నాలజీ, యువతకు ప్రాధాన్యమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ**

**ఆర్సెలర్ మిట్టల్, గూగుల్, ఏఎం గ్రీన్ వంటి భారీ పెట్టుబడులు సాధించామని వెల్లడి**

**జజనవరి19 ప్రజావినికిడి**

స్విట్జర్లాండ్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జ్యూరిచ్‌లో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి పునర్నిర్మిస్తున్నామని, రాబోయే రోజుల్లో రూ. 22 లక్షల కోట్ల పెట్టుబడులతో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ప్రభావం చూపగల కమ్యూనిటీగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఒకప్పుడు నేను దావోస్‌కు వచ్చినప్పుడు భారతీయులే తక్కువగా ఉండేవారు, తెలుగువారు అసలు కనిపించేవారు కాదు. కానీ ఇప్పుడు ఇక్కడ 20 దేశాల నుంచి వచ్చిన తెలుగువారిని చూస్తుంటే విజయవాడలో ఉన్నామా,



తిరుపతిలో ఉన్నామా అనేంత సంతోషంగా ఉంది" అని అన్నారు. విదేశాల్లో ఉన్నా మన సంప్రదాయాలను పాటిస్తున్నారని, కోడిపందాలు తప్ప సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారని ప్రశంసించారు. తాను గతంలో విజన్ 2020, ఐటీ గురించి మాట్లాడినప్పుడు విమర్శలు వచ్చాయని, కానీ ఆనాటి నిర్ణయాల వల్లే నేడు తెలుగువారు 195 దేశాలకు వెళ్లగలిగారని గుర్తుచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నార్టీల పాత్ర అద్భుతమని కొనియాడారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే సదుద్దేశంతో పవన్ కల్యాణ్, బీజేపీ కలిసి వచ్చాయని తెలిపారు. "రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురావాలని కోరగానే, ఎన్నార్టీలు ఆలోచించకుండా తరలివచ్చి కూటమి కోసం పనిచేశారు. కొందరు కార్యకర్తలతో సమానంగా కేసులు కూడా ఎదుర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, మీ అందరి సహకారంతో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయం సాధించాం," అని చంద్రబాబు వివరించారు.

విధ్వంసమైన రాష్ట్రాన్ని 18 నెలల కాలంలోనే తిరిగి గాడిన పెట్టామని, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో బ్రాండ్‌ను పునరుద్ధరించామని చెప్పారు. అభివృద్ధి విషయంలో మంత్రులతో తాను పోటీ పడుతూ పెద్ద ఎత్తున పెట్టుబడులు సాధించామన్నారు. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ. 1 లక్ష కోట్లతో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తోందని, ఏఎం గ్రీన్ సంస్థ 10 బిలియన్ డాలర్లతో కాకినాడలో గ్రీన్ అమోనియా ప్లాంట్ ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. దేశంలోకి వచ్చిన అతిపెద్ద పెట్టుబడి గూగుల్ రూపంలో ఏపీకే వచ్చిందన్నారు.

యువతను ప్రోత్సహించడంలో భాగంగానే లోకేష్, రామ్మోహన్‌నాయుడు, టీజీ భరత్ వంటి వారికి పదవులు ఇచ్చామని తెలిపారు. రామ్మోహన్‌నాయుడు కేంద్రంలోనే అత్యంత పిన్నవయస్కుడైన కేబినెట్ మంత్రి కావడం గర్వకారణమన్నారు. "పదవులు వస్తే గ్లామరే కాదు, రాళ్లు కూడా పడతాయి. సవాళ్లను ఎదుర్కోవడం యువత నేర్చుకోవాలి" అని హితవు పలికారు.

టెక్నాలజీ ప్రాధాన్యతను వివరిస్తూ లైచెన్ స్టైయిన్ అనే చిన్న దేశం టెక్నాలజీతోనే సంపన్న దేశంగా మారిందని, అందుకే తాము కూడా క్వాంటం, ఏఐ, స్పేస్, డ్రోన్ టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నామని తెలిపారు. డ్రోన్ ఆపరేషన్లకు అనుమతులు వేగవంతం చేసే బాధ్యతను కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తీసుకోవాలని కోరారు. ఎలక్ట్రానిక్స్, హెల్త్ డివైసెస్, ఫార్మా, ప్రకృతి సేద్యం, నీటి భద్రత వంటి రంగాలపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ఉపాధి పథకంను యధాతథంగా అమలు చేయాలి

### ఇంటింటికి ఉపాధి కార్యక్రమంలో సిపిఎం నేతలు

అనంతపురం,జనవరి19: ఇంటింటికి ఉపాధి కార్యక్రమంలో భాగంగా సోమవారం అనంతపురం జిల్లా గుత్తి మండలం ఊటకల్లు గ్రామంలో సిపిఎం నేతలు పర్యటించారు. అక్కడి ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ చట్టం లేకపోతే బతికేదెట్లని అన్నారు. గ్రామీణ పేదలకు పని హక్కుగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, భద్రత లేని జీ రాం జీ పథకం తమకు ఎందుకు ? అని కూలీలు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, జిల్లా కమిటీ సభ్యురాలు నిర్మల, గుత్తి మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ ?. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. పేదల పని హక్కు ను కాలరాసే జీ రాం జీ పథకాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రేమ పేరుతో యువతికి మోసం

### ఎస్ఐకి పదేళ్ల జైలు శిక్ష




గుంటూరు,జనవరి19: గుంటూరు జిల్లా పోలీస్ శాఖను కుదిపేసిన ఘటనలో.. ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన ఎస్సై రవితేజకు కోర్టు కఠిన శిక్ష విధించింది. నగరంపాలెం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో యువతితో సన్నిహితంగా ఉంటూ.. ఆమెను మోసం చేసిన కేసులో రవితేజ దోషిగా తేలాడు. ఈ కేసును విచారించిన గుంటూరు 4వ జిల్లా అదనపు న్యాయస్థానం నిందితుడి చేసిన మోసం రుజువు కావడంతో అతడికి 10 సంవత్సరాల జైలు శిక్షను ఖరారు చేసింది. ప్రస్తుతం అమృతలూరు ఎస్సైగా పనిచేస్తున్నాడు. చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యతలో ఉన్న పోలీస్ అధికారి ఇలా ప్రవర్తించడం అత్యంత దురదృష్టకరమని.. బాధిత యువతికి న్యాయం జరిగిందని, ఇలాంటి ఘటనలకు ఈ తీర్పు గట్టి హెచ్చరిక అంటూ కొందరు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు.

--------------

# మిథున్‌రెడ్డికి ఈడీ నోటీసులు

**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడుగా ఉన్న మిథున్‌రెడ్డి**

**23న విచారణకు రావాలని మిథున్‌రెడ్డికి నోటీసులు ఇచ్చిన ఈడీ**



**జజనవరి19 ప్రజావినికిడి**ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ క్రమంలోనే వైసీపీ మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి ఇదివరకే నోటీసులు జారీ చేసిన ఈడీ, తాజాగా ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డికి సైతం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న విచారణకు హాజరుకావాలని ఆ నోటీసులో పేర్కొంది. ఇదివరకే ఈ కేసులో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డిని సిట్ అరెస్టు చేయగా, రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా కొంతకాలం ఉన్నారు. అనంతరం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన విడుదలయ్యారు. వైసీపీ మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని 22వ తేదీన విచారణకు రావాలని కోరిన ఈడీ, ఆ మరుసటి రోజే మిథున్ రెడ్డి విచారణకు హాజరుకావాలని ఆదేశించింది.

## ఉన్నావ్ దోషి కుల్దీప్ సింగ్‌కు చుక్కెదురు

### శిక్ష నిలిపివేత పిటిషన్ తోసిపుచ్చిన ఢిల్లీ కోర్టు




న్యూఢిల్లీ,జనవరి19: ఉన్నావ్ అత్యాచార బాధితురాలి తండ్రి కస్టోడియల్ డెత్ కేసులో దోషిగా తేలి 10 ఏళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్న బీజేపీ బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో పదేళ్ల శిక్షను నిలిపివేయాలంటూ దాఖలు చేసిన ఆయన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. శిక్షలో ఉపశమనం కల్పించేందుకు సరైన కారణాలు లేవని జస్టిస్ రవీందర్ పేర్కొన్నారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 3కు వాయిదా వేశారు. ఉన్నావ్ అత్యాచారం కేసులో కుల్దీప్ సెంగర్ దోషిగా తేలి జీవితఖైదు అనుభవిస్తున్నారు. ఇటీవల ఈ శిక్షను నిలిపివేస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అంతేకాదు షరతులపై బెయిల్ కూడా ఇచ్చింది. అయితే.. ఈ తీర్పుపై సీబీఐ అధికారులు, బాధితురాలి తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దాంతో శిక్ష నిలిపివేతపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. కస్టడీ నుంచి విడుదల చేయవద్దని పోలీసుశాఖను ఆదేశించింది. 2017లో కుల్దీప్ సింగ్ సెంగర్ ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడ్డాడు. 2018 ఏప్రిల్‌లో ఆమె తండ్రి పోలీసు కస్టడీలో మృతిచెందాడు. 2019 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అత్యాచారం కేసు, సంబంధిత ఇతర కేసులను ఉత్తరప్రదేశ్‌లోని ట్రయల్ కోర్టు నుంచి ఢిల్లీకి బదిలీ చేశారు. సెంగర్‌కు అత్యాచారం కేసులో జీవిత ఖైదు, బాధితురాలి తండ్రి మృతి కేసులో పదేళ్ల జైలుశిక్ష పడింది.

# వీధి కుక్కలను చంపడం దారుణం

**వాటికి జీవించే హక్కును హరిస్తారా**

**సినీనటి రేణూదేశాయ్ ఆగ్రహం**

హైదరాబాద్,**జజనవరి19 ప్రజావినికిడి**

వీధి కుక్కలను చంపడంపై ప్రముఖ సినీనటి రేణూదేశాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వీధి కుక్కల దాడుల పేరుతో వాటిని హతమార్చడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ భూమిపై ప్రతి జీవికీ జీవించే హక్కు ఉందని స్పష్టం చేస్తూ, కుక్కలను చంపడం దారుణమని ఆమె వ్యాఖ్యానించారు. వీధి కుక్కలపై ద్వేషంతో మాట్లాడుతున్న కొందరిపై రేణూ దేశాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తున్నవారికి పిచ్చి పట్టిందంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడులపై వస్తున్న విమర్శలపై ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. '100 కుక్కల్లో ఐదు కుక్కలు కరిస్తే మిగతా అన్నింటినీ




చంపేయాలా?' అంటూ ప్రశ్నించారు. సమస్యకు పరిష్కారం హింస కాదని, సరైన నిర్వహణ, వ్యాక్సినేషన్ అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. 'కేవలం కుక్కల వల్ల మృతి చెందినవారివే ప్రాణాలా?' అంటూ ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాల్లో, దోమల వల్ల వచ్చే వ్యాధులతో చనిపోయిన వారి ప్రాణాలకు విలువ లేదా? అని ప్రశ్నిస్తూ, సమస్యలను సమగ్రంగా చూడాలని సూచించారు. వీధి కుక్కల హత్యలను ఖండిస్తూ.. 'ఈ భూమిపై ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది' అని స్పష్టం చేశారు. మనుషుల నిర్లక్ష్యం వల్లే చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, జంతువులపై నింద వేయడం సరికాదని ఆమె పేర్కొన్నారు. కుక్కలను చంపడం దారుణమని, ఇది మానవత్వానికి మచ్చ అంటూ వ్యాఖ్యానించారు. చట్టపరంగా కూడా జంతువులను హతమార్చడం నేరమని గుర్తు చేశారు. ఈ అంశంపై మాట్లాడుతున్న సమయంలో మీడియా ప్రతినిధులతో జరిగిన వాగ్వాదంపై కూడా రేణూదేశాయ్ స్పందించారు. 'ఓ వ్యక్తి నన్ను ఉద్దేశించి మాట్లాడారని.. అందుకే ఆ వ్యక్తి గురించి మాట్లాడాల్సి వచ్చింది' అని స్పష్టం చేశారు. తాను ఎవరినీ అనవసరంగా అవమానించలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ వివాదాన్ని రాజకీయ రంగుకు ముడిపెట్టడంపై రేణూదేశాయ్ అసహనం వ్యక్తం చేశారు. 'నాకు పాలిటిక్స్ ఇష్టం లేదని... నేను ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లడం లేదు. నా వ్యాఖ్యలను రాజకీయ కోణంలో చూడొద్దు. అలానే నా వ్యక్తిగత జీవితాన్ని ఈ అంశానికి ముడిపెట్టకండి. నా పిల్లలను ఇందులోకి లాగొద్దు' అంటూ మీడియాకు రేణూదేశాయ్ విజ్ఞప్తి చేశారు.

# పాలకులకు అవినీతిమరకలు?

**జజనవరి19 ప్రజావినికిడి**
ప్రత్యేక తెలంగాణతో దగాపడ్డది ఇరు రాష్ట్రాల ప్రజలే అని నిత్యం చెప్పుకోవాల్సిందే. ఇక్కడ తెలంగాణ ప్రజలు, అక్కడ ఆంధ్రా ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. రాజకీయ నేతలు బాగుపడ్డారు. ఇంకా బాగుడదానికి కావాల్సిన ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేకించిం తెలంగాణలో పదేళ్ల పాలనా కాలంలో బిఆర్ఎస్ చేయని అవినీతి లేదు. చివరకు అప్పులు చేసి కుప్పగా మార్చారు. ఎదురుదాడి విమర్శలతో రాజకీయాలు నెరుపుతున్నారు. ఎపిలో కూడా జగన్ అరాచకీయం తారాస్థాయికి చేరింది. ఐదేళ్లలోనే ఎపి గందరగోళంలోకి నెట్టబడింది. ఇప్పుడు చేసిన అప్పులను తీర్చే బదులు ఇరు రాష్ట్రాల్లో మళ్లీ అప్పులు చేస్తున్నారే తప్ప ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు రెండేళ్లలోనే బిఆర్ఎస్ ను మించి సాగుతున్నాయి. మంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎవరికి వారు సొంత ఖాతాలు తెరిచారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కపై వచ్చిన ఆరోపణలు కంపు లేపాయి. దీంతో సింగరేణి నైనీ బొగ్గు టెండర్ల ప్రక్రియ రద్దయ్యింది. ఇక్కడే మరిన్ని అనుమానాలు కలుగుతున్నాయి. అవినీతి లేకుంటే టెండర్లు ఎందుకు రద్దు చేశారో చెప్పాలి. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు నానాటికీ తీసికట్టు



అన్నట్లుగా తయారయ్యాయి. నిత్యం బిఆర్ఎస్‌ను తిట్టిపోస్తూ వారు చేస్తున్నది కూడా అదే. నేటి వరకు ఒక్క విప్లవాత్మక నిర్ణం తీసుకోలేదు. రేషన్ కార్డులు ఇవ్వడం, సన్నబియ్యం పంపిణీ చేయడం, పెన్షన్లు ఇవ్వడం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. ఇవి చూపి తప్పించుకుందామని అనుకున్నా..దందాల బాగోతం మంత్రుల మధ్య చిచ్చు రేపుతోంది. తమ శాఖల్లో ఏం జరుగుతుందో పరివీలించి పర్యవేక్షించే బాధ్యతను మంత్రులు మరిచిపోయారు. కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్కల తీరు రాజకీయంగా చిచ్చు రేపుతోంది. అవినీతి చుట్టూ వీరి పాలన సాగుతోంది. మంత్రులపై బురదచల్లడాలు, అనుకూల మీడియాతో అవినీతి ఆరోపణలు, అధికారులపై వ్యక్తిత్వ హననాలు ప్రస్తుతం చర్చగా మారాయి. ముఖ్యనేత అనే గౌరవం లేకుండా కొండా సురేఖ కూతురు దారుణంగా దూషించారు. ఆమెకు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకునే వీలు పడడం లేదు. అలవీశాఖలో ఏం జరుగుతుందో తెలియదు. ఎన్ని దేవాలయాల భేములు అన్యాక్రాంతం అయ్యాయో, వాటిని ఎలా వెనక్కి తీసుకోవాలో కూడా తెలియడం లేదు. ఆమె మంత్రిగా ఉండడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ఆమె ముందూ వెనకా ఆలోచించకుండా నాగార్జునపై నోరు పారేసు కున్నారు. తరవాత నాలిక కరుచుకున్నారు. ఒకవైపు కుమ్ములాటలు, కీచులాటల తో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అధికారం వస్తే కాంగ్రెస్‌కు పట్టాపగ్గాలు ఉండవన్న పాత నానుడిని నిజం చేస్తున్నారు. గోతులు తవ్వుకునే సంస్కృతి ఆ పార్టీలో ఎప్పటి నుంచో ఉన్నది. కాంగ్రెస్‌లో ఒకరు ఎక్కువ కాదు..ఒకరు తక్కువా కాదు. ఆధిపత్య కుమ్ములాటలో అందరూ అందరే అనే భావన ప్రజల్లో ఉన్నది. నీచ, నికృష్టపు, దిగజారుడు రాజకీయాల కోసం అల్లే కట్టుకథలు నన్నేం చేయలేవు అంటున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు సింగరేణి టెండర్లు రద్దు చేశారో చెప్పడం లేదు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీద ఓ మీడియా సంస్థ ప్రసారం చేసిన అనైతిక కథనం వెనుక నిగ్గు లేఆల్సి ఉంది. సింగరేణి టెండరల్ వ్యవహారంలోనూ నిగ్గులేల్చాలి. పలువురు మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు వస్తున్నా ..ఎవరు పట్టించుకుంటారో..వారిని ఎవరు కంట్రోల్ చేస్తారనో కూడా తెలియని దుస్తితి నెలకొంది. మేడారం అభివృద్ధి పనుల టెండర్లకు సంబంధించి రూ.100 కోట్ల విలువైన కాంట్రాక్ట్ పనుల విషయంలో మంత్రులు పొంగులేటి, సురేఖ మధ్య విభేదాలు బట్టబయలయ్యాయి. మేడారం జాతర దేవాదాయ శాఖ పరిధిలోనిదని, పైగా తన జిల్లాకు చెందినదని, ఇందులో పొంగులేటి చొరబడి కాంట్రాక్టులు తన అనుచరులకు ఇప్పించుకున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, సీఎంకు సురేఖ ఫిర్యాదు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ యజమాని కణతకు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ గన్ను గురిపెట్టిన వ్యవహారం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బొగ్గుగని కోసం ఇద్దరు మంత్రులు కొట్లాడుకుంటున్నారని విమర్శలు చెలరేగాయి. కోట్ల విలువైన కాంట్రాక్టు పనులు దక్కించుకోవడానికి కోమటిరెడ్డి, భట్టి ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారని చివరకు తేలింది. లాభదాయకమైన వ్యాపారం కోసం ఇద్దరు మంత్రులు తగువు పడుతున్నది ముమ్మాటికీ నిజం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ప్రసారమైన అనైతిక కథనం ఇందులో భాగమేనని తేలింది. దీంతో ఇద్దరి మధ్యన లొల్లితో అవినీతి మరింత బట్టబయలు అయ్యింది. ఏతావాతా కాంగ్రెస్ గత పాత వాసనలను వదులుకోవడం లేదు. అవినీతికి దూరంగా ఉండలేక పోతున్నది. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతిపై విరుచుకు పడుతున్నవారు తము చేస్తున్నది గుర్తించడం లేదు. కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగిందన్న చందంగా కాంగ్రెస్ మంత్రుల వ్యవహారం నడుస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే తెలంగాణ మరింత భ్రష్టు పోవడం ఖాయం. అభివృద్ధి పక్కకు పోయి, అప్పుల్లో మరింత కూరుకు పోవడం ఖాయం. పాలకుల దుర్మార్గాలకు బలవడం ఎంతో దూరం లేదు. అవినీతి బురద నుంచి బయటపడక పోతే ప్రజల చేతిలో పరాభవం తప్పదు.

## భయపెడతున్న వెండి ధరలు

### రోజురోజుకూ గరిష్ట ధరలు నమోదు

ముంబై,**జజనవరి19 ప్రజావినికిడి**




వెండి ధరలు దూసుకెళుతున్నాయి. పెట్టుబడిదారుల ఆసక్తిని ఆకర్షిస్తూ ఈ తెల్లని లోహం సరికొత్త రికార్డులను తాకుతోంది. ఈ జనవరి నెలలోనే ఇప్పటివరకు 22 శాతం మేర వెండి ధర పెరిగింది. ప్రధాన పెట్టుబడి సాధనాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 3 లక్షల మైలురాయికి అత్యంత చేరువలో ఉంది. గత శుక్రవారం ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ. 2,87,762 వద్ద ముగిసింది. గత ఏడాది ఏప్రిల్ లో రూ. 95,917గా ఉన్న ధర, అప్పటి నుంచి దాదాపు 200 శాతం పెరగడం గమనార్హం. సాధారణంగా మల్టీబ్యాగర్ స్టాక్స్ లో కనిపించే ఈ తరహా రాబడి, కమోడిటీలో నమోదు కావడం విశేషం. గత వారమే కిలో వెండి రూ. 2,92,960 వద్ద సరికొత్త రికార్డును సృష్టించింది. తాజాగా వెండి ధరలు కిలోకు మూడు లఖోల మార్క్ దాటి 3.18 లక్షల వద్ద కొనసాగుతోంది. రోజురోజుకూ వేలల్లో ధరలు పెరగడం చూస్తున్నాం. వెండి ధరకు ఇంతటి డిమాండ్ రావడానికి పలు అంతర్జాతీయ అంశాలు దోహదం చేస్తున్నాయి. గత మూడేళ్లుగా పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేసిన ప్రపంచ కేంద్ర బ్యాంకులు, ఇప్పుడు తమ నిల్వల్లోకి వెండిని కూడా చేర్చుకుంటున్నట్లు వస్తున్న నివేదికలు ధరలకు మరింత ఊతమిస్తున్నాయి. దీనికి తోడు, మార్కెట్లో భౌతిక వెండి నిల్వలు తగ్గడం కూడా ధరల పెరుగుదలకు మరో కారణంగా నిలుస్తోంది. నిజానికి, 2025 ప్రారంభంలో వెండిపై పెట్టుబడిదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. గత ఏడాది చివరి నాటికి వెండి ధర రూ. 1,10,000 చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేయగా, ఆ మార్కును చాలా ముందే దాటేసింది. ఆ తర్వాత కూడా ఆగకుండా రూ.2,54,000 స్థాయిని తాకి, అంచనాలను తలకిందులు చేసింది. ప్రస్తుత ముగింపు ధర ప్రకారం చూస్తే ? రూ. 3 లక్షల మైలురాయిని దాటడానికి వెండికి కేవలం 4.2 శాతం పెరుగుదల మాత్రమే అవసరం. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల దఅష్టి ఇప్పుడు పూర్తిగా వెండిపైనే కేంద్రీకృతమై ఉంది.

## 23న మాఘ శుద్ధ పంచమి

### ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక ఏర్పాట్లు

### సరస్వతీ రూపంలో దర్శనమివ్వనున్న అమ్మవారు



విజయవాడ,**జజనవరి19 ప్రజావినికిడి** మాఘమాసం సందర్భంగా ఈ నెల 23న మాఘ శుద్ధ పంచమిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు భక్తులకు శ్రీ దుర్గమ్మవారు సరస్వతీ దేవి రూపంలో దర్శనం ఇవ్వనున్నారు. దీంతో ప్రధాన ఆలయంలో అమ్మవారి మూల స్వరూపానికి ప్రత్యేక అలంకరణతో పాటు, మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇక.. ఆరో అంతస్తులో దాదాపు 500 మంది విద్యార్థులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే.. యాగశాలలో శ్రీ సరస్వతీ హోమం సహా పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శ్రీ పంచమి రోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సరస్వతీ దేవి రూపంలో అమ్మవారిని విద్యార్థులు ఉచిత దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం విద్యార్థులకు పెన్ను, శక్తి కంకణం, అమ్మవారి ఫొటోతో పాటు 40 గ్రాముల లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందజేస్తామని దేవస్థానం ఉన్నతాధికారులు వెల్లడించారు. శుక్రవారం వచ్చే ఈ వసంత పంచమి రోజున.. స్కూల్ యూనిఫామ్ ధరించి, గుర్తింపు కార్డుతో వచ్చే విద్యార్థులకే ఉచిత దర్శనానికి అనుమతిస్తామని ఆలయ అధికారులు వివరించారు. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. శ్రీ పంచమి వేళ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో అమ్మవారు సరస్వతీ రూపంలో దర్శనమివ్వనున్నారు. ఇక బాసర(నిర్మల్ జిల్లా), వర్గల్(సిద్ధిపేట జిల్లా) దేవాలయాలకు సైతం భక్తులు పోటెత్తనున్నారు. మరోవైపు.. నేటి నుంచి అంటే సోమవారం నుంచి శ్యామలా నవరాత్రులు ప్రారంభమయ్యాయి.

## పిపిపి విధానంతో

# వైద్యసేవలు మరింత ఖరీదు

### కూటమి ప్రభుత్వ తీరుపై సర్వత్రా ఆందోళన - కేంద్రం ఒత్తిడితో టిడిపి అడుగులు వేస్తోందంటున్న లెఫ్ట్

అమరావతి,**జజనవరి19 ప్రజావినికిడి** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణెళి పేదలకు పెద్ద దెబ్బని ఓవైపు లెఫ్ట పార్టీలు, మరోవైపు వైకాపాలు గగ్గోలు పెడుతుండగా వాటిని అధికార కూటమి తిరస్కరిస్తోంది. దీనిప ఐ పరస్పర విమర్శలతో ప్రజలను ఏమారుస్తున్నారు తప్ప అసలు విషయం బోధపడడం లేదు. పిపిసి విధానంలో ముఖ్యమైన సేవలన్నీ ప్రైవేటుపరం అయితే ప్రజల ఆరోగ్యం గాలికి వదిలేసినట్లు అవుతుందన్నది ప్రధాన ఆరోపణ. అలాంటిదేమీ లేదని కూటమి చెబుతోంది. ప్రభుత్వ అజమాయిషీలో ఆస్పత్రులు ఉన్నా,సర్కారీ సేవలు అందుబాటులో ఉన్నప్పుడే కార్పొరేట్ల దోపిడీకి రోగులు ఆస్తులు అమ్ముకుంటున్నారు. ఆరోగ్యశ్రీ వంటివి ఉన్నా లేనట్లే. కరోనాలో వైద్యం కార్పొరేటీకరణ వలన ప్రజలు ఆరోగ్య సేవలందక పడ్డ దయనీయ దృశ్యాలను చూశాం. కేంద్రం ఆదేశాల మేరకు అన్ని సేవలకు పిపిపి అంటే పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందో ఊహకందదని లెఫ్ట్ నేతలు ఆరోపిస్తున్నారు.

నయా ఉదార విధానాల యుగంలో ప్రపంచంలోని పాలకులు ఉచ్ఛరిస్తున్న తారకమంత్రం పిపిపి అని అన్నారు.. ప్రభుత్వాలు సామాజిక, ప్రజారోగ్యం, సంక్షేమం, మౌలిక వసతులకు నిధులు ఖర్చు చేయలేని పరిస్తితిని తెచ్చిపెడుతున్నాయని వారి ఆప్రధాన ఆరోపణ. వాటన్నింటినీ ప్రైవేట్‌కు అప్పగిస్తాయి. భారీగా పెట్టుబడులు పెట్టిన సంస్థలు తమ లాభాల వేటలో ప్రభుత్వ అండదండలతో ప్రజలను జలగల్లా పీలుస్తాయిన ఆందోళన చెందుతున్నారు. పీలుస్తాయి. పిపిపి విషయంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పుడు ముందుకు వెళుతోంది. రాష్ట్రానికి కొత్తగా మంజూరైన వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు టిడిపి కూటమి ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తున్న సమయంలోనే, ప్రజల అవసరాలకు తగ్గట్టు వైద్య సేవలను విస్తృతం




కావించడానికి ప్రభుత్వం వద్ద తగినన్ని ఆర్థిక వనరుల్లేవు. న్యూక్లియర్ మెడిసిన్, సంచార వైద్యం,
దంత వైద్యం, రేడియాలజీ సేవలు, కేన్సర్ డే కేర్ సెంటర్ల వంటి వాటికి పిపిపి పద్ధతిని వర్తింపజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిందని అంటున్నారు. న్యూక్లియర్ మెడిసిన్ సేవల కాంట్రాక్టును 5, 10 ఏళ్లకు ఇవ్వాలంది. చెల్లింపులకూ మార్గదర్శనం చేసింది. ఒక్కో స్కాన్ లెక్కన రెవెన్యూ షేరింగ్, లేదంటే నెల నెలా ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలంది. దీంతో ప్రభుత్వం ప్రజలకు కల్పించాల్సిన వైద్య సేవలు ప్రైవేట్ చేతిల్లోకి వెళతాయి. తొలుత కొంత వరకు ప్రభుత్వం చెల్లింపులు చేసి ఆపై చేతులెత్తేస్తుంది. రోగులందరికీ సేవలు అందవు. చివరికి పేదలు ప్రతి సర్వీస్‌కు ఛార్జీలు భరించాలి. ఇది కచ్చితంగా ప్రభుత్వం ప్రజారోగ్య బాధ్యత నుంచి తప్పించుకోవడమే అవుతుందని లెఫ్ట నేతలు వాదిస్తున్నారు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజి ఉండాలని నీతి ఆయోగ్ పేర్కొనగా, ఆ మేరకు ఎ.పి.కి 17 మెడికల్ కాలేజీలు వస్తే, వాటిలో పదింటిని పూర్తిగా సర్కారీ కాకుండా పిపిపిలో నెలకొల్పుతోంది. అందుకు వ్యతిరేకంగా వామపక్షాలు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, యువత, విద్యార్థి, సామాజిక కార్యకర్తల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. పిపిపి వలన వైద్య విద్య మరింత ఖరీదవుతుందని, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం దెబ్బతింటాయని, పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారనే భయాలు అలముకున్నాయి. కళాశాలలకు అనుబంధంగా నడిచే ఆస్పత్రుల్లో వైద్య సేవలకు అధిక మొత్తంలో రోగుల నుంచి ఫీజులు వసూలు చేస్తారన్న ఆందోళనలు నెలకొన్నాయి. ప్రభుత్వమేమో పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదని బుకాయిస్తోంది. కాలేజీలలో సీట్లను వేలం వేసి అమ్ముకునేందుకు అవకాశం ఇస్తున్నప్పుడు ఇది ప్రైవేటు కాకుండా ప్రభుత్వరంగం ఎలా అవుతుందో అర్థంకాదు. కేంద్రం ప్రతిపాదించిన పిపిపి ప్రాజెక్టులలో మనవే 30 శాతమని చెప్పడం రాష్ట్రంలో పాలక, ప్రధాన ప్రతిపక్షం కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను సంపూర్ణంగా బలపరుస్తున్నందున పిపిపి విధానాల అమలుకు రాష్ట్రం ప్రయోగశాలగా మారనుందని వామపక్ష పార్టీల ఆరోపణగా ఉంది.

## దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

### ధ్వజారోహణంతో ప్రారంభం

కడప,**జజనవరి19 ప్రజావినికిడి** కడప జిల్లా, దేవుని కడపలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం ధ్వజారోహణంతో శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు, గరుడ ధ్వజపటాన్ని ఆలయ ప్రదక్షిణగా తీసుకొచ్చారు. సకలదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 10.00 గం.ల నుండి 10.30 గం.ల మధ్య తిరుచ్చి ధ్వజారోహణ ఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కాగా, రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామి వారు విహరించనున్నారు. దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం అతి పురాతనమైనది. కృష్ణాచార్యులు ఇచ్చట శ్రీ వేంకటేశ్వరుని ప్రతిష్టించినట్లు ప్రతీతి. తిరుమల వరాహ క్షేత్రమైతే దేవుని కడప హనుమత్



క్షేత్రం. ఇక్కడ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వెనుక భాగమున ఆంజనేయ స్వామి విగ్రహం ఉంది. శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారు ప్రత్యక్షంగా సేవించి, స్వామివారిని కడప రాయుడని, వేంకటాద్రి కడప రాయుడని పేర్కొన్నారు. పూర్వం తిరుపతికి వెళ్లే యాత్రికులకు మార్గమిదే. దేవుని కడపలో వెలసియున్న శ్రీ స్వామివారి దర్శనాంతరమే తిరుమలేశుని దర్శించడం సాంప్రదాయంగా వస్తోంది. ఈ ఆలయంలో రాజగోపురం, తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ గోపురం ఒకే కాలంలో నిర్మించినట్లు శాసనం ద్వారా తెలుస్తోంది. స్వామివారి రథోత్సవం, రథసప్తమి రోజున కన్నుల పండవగా నిర్వహిస్తారు. రథసప్తమిరోజున భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శిస్తారు. కాగా, జనవరి 24వ తేదీ ఉదయం 10.30 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ.300/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. జనవరి 28న సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరుగనుంది.వాహన సేవలలో భాగంగా శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారు ఉదయం 09.00 గం.ల నుండి 10.00 గం.ల వరకు రాత్రి 08.00 గం.ల నుండి 09.00 గం.ల వరకు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజు వాహనసేవల ముందు కోలాటాలు, హరికథ, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.




# రోహిత్ శర్మ వన్డే కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడినట్లేనా..?

న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత మాజీ కెప్టెన్, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ ఘోరంగా విఫలమవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మూడు మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 61 పరుగులు మాత్రమే చేయడంతో, 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆయన స్థానంపై నీలి నీడలు కమ్ముకున్నాయి.టీ20, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ, ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి పెట్టారు. అయితే, తాజా సిరీస్‌లో ఆయన ప్రదర్శన నిరాశపరచడం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది.కోచ్ గంభీర్ ఎప్పుడూ కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని మొగ్గు చూపుతుంటారు. 2027 ప్రపంచ కప్ నాటికి జట్టును యువతతో నింపాలని ఆయన భావిస్తున్నారు. రోహిత్ వయస్సు రీత్యా ఆయన ఫిట్‌నెస్, ఫామ్‌ను గంభీర్ నిశితంగా గమనిస్తున్నారు. గిల్ సారథ్యంలో కొత్త తరం జట్టును నిర్మించే క్రమంలో సీనియర్లను పక్కన పెట్టే సాహసం గంభీర్ చేస్తారా అనేది ఇప్పుడు ఆసక్తికరం. న్యూజిలాండ్ సిరీస్‌లో విరాట్ కోహ్లీ తన ఫామ్‌ను నిలబెట్టుకోగా, రోహిత్ మాత్రం తడబడ్డారు. గతంలో దక్షిణాఫ్రికా సిరీస్‌లో ఇద్దరూ రాణించి విమర్శలకు సమాధానం ఇచ్చారు. కానీ ఇప్పుడు రోహిత్ వరుసగా విఫలమైతే, గంభీర్ కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.2027 ప్రపంచ కప్ దక్షిణాఫ్రికా వేదికగా జరగనుంది. దక్షిణాఫ్రికాలోని వేగవంతమైన పిచ్‌లపై రోహిత్ శర్మకు ఉన్న అనుభవం, ఆయన ఆడే 'పుల్ షాట్లు' జట్టుకు ప్లస్ పాయింట్ అవుతాయి. రోహిత్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి బౌలర్లకు ఉండే భయం అంతా ఇంతా కాదు. ఈ కోణంలో చూస్తే ఆయన అనుభవం జట్టుకు ఎంతో అవసరం.ఒకవేళ రోహిత్ శర్మ జట్టులో లేకపోతే, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు యశస్వి జైస్వాల్ సిద్ధంగా ఉన్నారు. యువ ఆటగాడైన జైస్వాల్ తన దూకుడైన ఆటతీరుతో ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించారు. రోహిత్ స్థానంలో ఓపెనర్‌గా జైస్వాల్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో కూడా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది.ఒకవేళ రోహిత్ శర్మ జట్టులో లేకపోతే, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు యశస్వి జైస్వాల్ సిద్ధంగా ఉన్నారు. యువ ఆటగాడైన జైస్వాల్ తన దూకుడైన ఆటతీరుతో ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించారు. రోహిత్ స్థానంలో ఓపెనర్‌గా జైస్వాల్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో కూడా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది.

# ఒక్క ఫెయిల్యూర్‌తో విమర్శలా..?

• ప్రెస్‌మీట్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్




న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కోల్పోయింది. దీనికితోడు స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఆటతీరు, ఫామ్‌పైనా అందోళన నెలకొంది. ఈ సిరీస్‌లో భారీ అంచనాలతో బరిలో దిగిన రోహిత్ ఘోరంగా విఫలమయ్యాడు. చేసిన తప్పు పదే పదే చేస్తూ చేతులారా వికెట్ కోల్పోయాడు. అయితే మ్యాచ్ అనంతరం రోహిత్ ఫామ్, ఫ్యూచర్‌పై కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు ప్రెస్‌మీట్‌లో ఆసక్తికర ప్రశ్న ఎదురైంది.మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో రోహిత్ ఫామ్ గురించి గిల్‌ను విలేకర్లు ప్రశ్నించారు. దీనికి గిల్, రోహిత్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని, ఒక్క సిరీస్ ప్రదర్శన ఆధారంగా అతడి ఫామ్‌ను ప్రశ్నించడం సరైనది కాదని గిల్ బదులిచ్చాడు. 'రోహిత్ భాయ్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సిరీస్ నుంచి అదే రిథమ్ కొనసాగిస్తున్నాడు. ఈ సిరీస్‌లో కూడా రోహిత్‌కు తొలి రెండు మ్యాచ్‌ల్లో మంచి ఆరంభాలే దక్కాయి. కానీ వాటిని భారీ స్కోర్లుగా మార్చలేకపోయాడు. ప్రతి మ్యాచ్‌లోనూ ఓపెనర్లు సెంచరీ సాధించడం కష్టం. కానీ రోహిత్ మాత్రం ఎల్లప్పుడూ దాని కోసమే ప్రయత్నిస్తాడు' అని గిల్ రిప్లై ఇచ్చాడు.ఈ సిరీస్‌లో రోహిత్ నుంచి పెద్ద ఇన్నింగ్స్ ఒక్కటీ రాలేదు. మూడు మ్యాచ్‌ల్లో అతడు 20.33 సగటుతో మొత్తం 61 పరుగులు మాత్రమే చేశాడు. ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయలేకపోయాడు. తొలి వన్డేలో 26 పరుగులు చేసి ఔటైన రోహిత్, రెండో మ్యాచ్‌లో 24 రన్స్‌కు పెవిలియన్ చేరాడు. ఇక తాజాగా ఇండోర్ వేదికగా జరిగిన మూడో వన్డేలో 13 బంతుల్లో 11 పరుగులకే ఔట్ అయ్యాడు. ఛేదనలో రోహిత్ వికెట్ భారత్ విజయావకాశాలను దెబ్బతీసింది.2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ దాదాపు ఎనిమిది నెలల తర్వాత అదే ఏడాది ఆక్టోబర్‌లో ఆస్ట్రేలియా సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్లో బరిలోకి దిగాడు. ఆ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లో 101.00 యావరేజ్‌తో 202 పరుగులు చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ, ఒక సెంచరీ ఉంది. దీంతో రోహిత్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. ఆ తర్వాత డిసెంబర్‌లో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో మూడు ఇన్నింగ్స్‌లో 48.67 సగటుతో 146 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తాజాగా జరిగిన కివీస్ సిరీస్‌లోనే రోహిత్ విఫలమయ్యాడు.

# టీ20 వరల్డ్‌కప్ నుంచి బంగ్లాదేశ్ ఔట్..

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్ వేదికగా జరిగే తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చేసిన విజ్ఞప్తికి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నిరాకరించినట్లు తెలుస్తోంది. మెగా టోర్నీకి తక్కువ సమయం ఉండటంతో వేదికల తరలింపు సాధ్యం కాదని బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం.ఈ నేపథ్యంలోనే జనవరి 21లోపు భారత్‌కు వచ్చేది రానిది తేల్చుకోవాలని బీసీబీకి ఐసీసీ డెడ్‌లైన్ విధించినట్లు ప్రముఖ క్రికెట్ వెబ్‌సైట్ ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో పేర్కొంది. అయితే ఈ విషయంపై ఐసీసీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన అయితే రాలేదు. ఒకవేళ బంగ్లాదేశ్ మొండిపట్టుతో ఉంటే టోర్నీ నుంచి తప్పించనున్నారు. బంగ్లా స్థానంలో తదుపరి ర్యాంక్ కలిగిన స్కాట్లాండ్ జట్టు వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది.ఫిబ్రవరి 7 నుంచి 8 వరకు జరిగే టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే భద్రతా కారణాలను సాకుగా చూపుతూ బంగ్లాదేశ్ తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని ఐసీసీకి లేఖ రాసింది. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఇంత తక్కువ సమయంలో వేదికలను తరలించడం సాధ్యం కాదని ఐసీసీ చెబుతోంది.అయినా బీసీబీ మొండి పట్టు





వీడటం లేదు. ఈ క్రమంలోనే ఢాకాలో జరిగిన సమావేశంలో బీసీబీకి ఐసీసీ డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ జట్టు భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లదని ఐసీసీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఇంగ్లండ్, ఇటలీ, నెపాల్, వెస్టిండీస్‌తో గ్రూప్ సీలో ఉన్న బంగ్లాదేశ్.. లీగ్ దశలో భారత్ వేదికగా నాలుగు మ్యాచ్‌లే ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 7న కోల్‌కతాలోని ఈడెన్ తమ తొలి మ్యాచ్ లో వెస్టిండీస్‌తో.. ఇదే వేదికగా ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లండ్‌తో బంగ్లాదేశ్ తదుపరి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.ఫిబ్రవరి 17న ముంబైలోని వాఖండే వేదికగా నేపాల్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఆ జట్టు ఆటగాళ్లను ఐపీఎల్ నుంచి బహిష్కరించాలని భారత్ వ్యాప్తంగా డిమాండ్లు రావ డంతో ముస్తాఫిజుర్ రెహ్మన్ ను కేకేఆర్ తొలగించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై ఆగ్రహంగా ఉన్న బీసీబీ భద్రత పరమైన కారణాలను తెరమీదికి తెచ్చింది.

# మనసు గెలుచుకున్న విరాట్..

భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన వన్డే సిరీస్‌లో టీమిండియాకు ఓటమి ఎదురైనప్పటికీ, మైదానం వెలుపల ఒక అద్భుతమైన సన్నివేశం చోటు చేసుకుంది. న్యూజిలాండ్ చారిత్రాత్మక విజయంలో కీలక పాత్ర పోషించిన డారిల్ మిచెల్‌ను భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అభినందించారు. తనను ఆదర్శంగా భావించే మిచెల్‌కు కోహ్లీ ఒక అమూల్యమైన బహుమతిని అందించాడు. భారత ఆటగాళ్లందరి సంతకాలు ఉన్న తన జెర్సీని మిచెల్‌కు కానుకగా ఇచ్చి తన పెద్ద మనసును చాటుకున్నాడు. ఈ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వన్డే సిరీస్‌లో డారిల్ మిచెల్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. మూడు మ్యాచ్‌ల్లో ఏకంగా 352 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును దక్కించుకున్నాడు. ఇందులో 8 భారీ సిక్సర్లు, 31 ఫోర్లు ఉన్నాయి. అతని బ్యాటింగ్ సగటు చూస్తే కళ్లు చెదిరిపోవాల్సిందే.. ఏకంగా 176 సగటుతో మిచెల్ పరుగులు సాధించాడు. తన రోల్ మోడల్ అయిన విరాట్ కోహ్లీని కూడా ఈ సిరీస్‌లో మిచెల్ అధిగమించాడు. కోహ్లీ 240 పరుగులు చేయగా, మిచెల్ అంతకంటే వంద పరుగులు ఎక్కువే చేసి కివీస్ సిరీస్ గెలవడంలో ప్రధాన కారకుడయ్యాడు. భారత పిచ్‌లపై ఇంతలా ఎలా రాణించగలిగారని అడిగినప్పుడు, మిచెల్ దీనికి కారణం ఐపీఎల్ అని సమాధానమిచ్చాడు. చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల తరపున ఆడిన అనుభవం తనకు ఇక్కడ బాగా పనికొచ్చిందని




చెప్పాడు. భారత వాతావరణం, ఇక్కడి అభిమానుల మధ్య ఆడటం తనకు ఎంతో ఇష్టమని మిచెల్ పేర్కొన్నాడు. అయితే విచారకరమైన విషయం ఏమిటంటే.. 2026 ఐపీఎల్ వేలంలో ఏ జట్టూ అతనిని కొనుగోలు చేయలేదు. కానీ లేటెస్ట్ ఫామ్ చూశాక.. ఎవరైనా ఆటగాడు గాయపడితే మిచెల్‌కు వెంటనే పిలుపు రావడం ఖాయం. సిరీస్ విజయం అనంతరం మిచెల్ ఉద్వేగంగా మాట్లాడాడు. 'భారత్‌ను వారి సొంత గడ్డపై టెస్ట్, వన్డే ఫార్మాట్లలో ఓడించడం మామూలు విషయం కాదు. గతంలో చాలా కివీస్ జట్లు ఇక్కడ పర్యటించాయి, కానీ ఈ టీమ్ సాధించిన ఘనత చాలా ప్రత్యేకం' అని చెప్పాడు. భారత్ వంటి పటిష్టమైన జట్టును వారి గడ్డపై ఓడించడం ప్రతి ఆటగాడికి గర్వకారణమని ఆయన భావించాడు. కోహ్లీ ఇచ్చిన జెర్సీని తన జీవితాంతం గుర్తుంచుకుంటానని, ఇది ఒక గొప్ప జ్ఞాపకమని ఆనందం వ్యక్తం చేశాడు. మైదానంలో ఎంత దూకుడుగా ఉన్నా, బయట విరాట్ కోహ్లీ ప్రవర్తించే తీరు ఎప్పుడూ ప్రశంసనీయం. ప్రత్యర్థి జట్టు ఆటగాడైనా, మంచి ప్రదర్శన చేసినప్పుడు వారిని ప్రోత్సహించడంలో విరాట్ ముందుంటాడు. గతంలో బాబర్ ఆజం, రిజ్వాన్ వంటి ఆటగాళ్లకు కూడా కోహ్లీ తన జెర్సీని బహుమతిగా ఇచ్చాడు. ఇప్పుడు మిచెల్‌కు కూడా జెర్సీని ఇచ్చి, ప్రపంచవ్యాప్తంగా తనకున్న అభిమానుల సంఖ్యను మరింత పెంచుకున్నాడు.

# చరిత్ర సృష్టించిన వీనస్ విలియమ్స్..

అమెరికా టెన్నిస్ స్టార్ వీనస్ విలియమ్స్ చరిత్ర సృష్టించింది. ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ చరిత్రలోనే సింగిల్స్ ఆడిన అత్యంత పెద్ద వయసున్న మహిళా క్రీడాకారిణిగా నిలిచింది. 45 ఏళ్ల వయసులో ఆమె ఈ టోర్నీ ఆడి ఈ అరుదైన ఘనతను అందుకుంది. ఈ క్రమంలో ఆమె జపాన్‌కు చెందిన కిమికో డేట్ (44 ఏళ్లు) రికార్డ్‌ను బద్దలు కొట్టింది. వీనస్ విలియమ్స్ ర్యాంక్ 576 కాగా.. వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా ఆమె ఈ టోర్నీలో ఆడింది. మహిళల సింగిల్ తొలి రౌండ్ మ్యాచ్‌లో వీనస్ విలియమ్స్ 7 6, 3 6, 4 6 తేడాతో సెర్బియాకు చెందిన ఓల్గా డానిలోవిచ్ చేతిలో ఓటమిపాలైంది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌ను వీనస్ విలియమ్స్ తృటిలో చేజార్చుకుంది. తొలి సెట్ గెలిచిన ఆమె రెండో సెట్‌లో ఓటమిపాలైంది. మూడో సెట్‌లో 4 0తో ఆధిక్యంలో నిలిచి ఆధిపత్యం చెలాయించింది. కానీ ప్రత్యర్థి ఓల్గా పుంజుకొని వీనస్ విలియమ్స్‌ను మట్టికరిపించింది. 1998లో 17 ఏళ్ల వయసులో ఆస్ట్రేలియా ఓపెన్‌లోకి అరంగేట్రం చేసిన వీనస్ విలియమ్స్.. తొలి టోర్నీలోనే క్వార్టర్స్‌కు చేరుకుంది. గత 28 ఏళ్లుగా ఆస్ట్రేలియా ఓపెన్ ఆడుతున్నా.. టైటిల్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. 2003, 2017ల్లో ÷నైల్ చేరినప్పటికీ.. తన సోదరి సెరెనా విలియమ్స్ చేతిలో ఖంగుతిన్నది. తాజా ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీలో వీనస్ సింగిల్స్‌లో ఓడిపోయినప్పటికీ.. ఎకటెరినా అలెక్సాండ్రోవాతో కలిసి డబుల్స్ విభాగంలో పోటీపడుతుంది.పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ శుభారంభం చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో అల్కరాజ్ 6 3,7 6(7 6), 6 2 తేడాతో ఆస్ట్రేలియా ప్లేయర్ ఆడమ్ వాల్టన్‌ను ఓడించాడు. జర్మనీకి చెందిన యానిక్ హాన్ఫ్‌మాన్‌తో అతను రెండో రౌండ్‌లో ఆడనున్నాడు.గత నాలుగు ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో అల్కరాజ్‌కు నిరాశే ఎదురైంది. అతను క్వార్టర్ ÷నైల్స్ కూడా ధాటలేదు. గతేడాది నొవాక్ జకోవిచ్ చేతిలో ఓడిన అల్కరాజ్.. అంతకుముందు అలెగ్జాండర్ జ్వెరెవ్ చేతిలో ఖంగుతిన్నాడు. ఈ సారి ఆస్ట్రేలియా ఓపెన్‌లో విజేతగా నిలిస్తే.. ఏడు గ్రాండ్ స్లామ్ టైటిళ్లు గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలుస్తాడు. 24 ఏళ్ల వయసులో రాఫెల్ నాదల్, 23 ఏళ్ల వయసులో బోర్గ్ ఈ ఫీట్ సాధించారు.





# దుల్కర్ హీరోయిన్ సాత్విక గ్లింప్స్ విడుదల

దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాధినేని తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఆకాశంలో ఒక తార' . ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌ను పరిచయం చేశారు. సాత్విక వీరవల్లి ఇందులో కథానాయికగా నటించనున్నట్లు తెలుపుతూ గ్లింప్స్ విడుదల చేశారు. కనీస వసతులు కూడా లేని పల్లెటూరిలో పుట్టిన అమ్మాయి తన కలలను ఎలా సాధించుకుంది అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందనున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. వేసవి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.


## వరుణ్‌తేజ్ మూవీ
# 'కొరియన్ కనకరాజు'



అంచనాలు ఏర్పడ్డాయి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ కామెడీ-ఫాంటసీ ఎంటర్‌టైనర్ నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా పై క్రేజ్‌ను మరింత పెంచింది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేయగా, అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ తొలిసారిగా హారర్ ఫాంటసీ జానర్‌లో అడుగుపెడుతున్నారు. గ్లింప్స్‌లో ఆయన మాస్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశాల్లోని ఒక పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సన్నివేశంలో, కమెడియన్ సత్యను పోలీసులు కొడుతుండటం, ఆ సమయంలో కామెడీ ట్రాక్ నడుస్తూనే హీరో స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు హుషారును కలిగిస్తోంది. 'వీడు మన కనకరాజు కాదమ్మో' అంటూ సత్య చెప్పే డైలాగ్‌కు, 'నేను తిరిగొచ్చేశా' అంటూ వరుణ్ తేజ్ కొరియన్ భాషలో ఇచ్చే కౌంటర్ ప్రత్యేకంగా హైలైట్ అవుతోంది. ఈ సన్నివేశం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటి తులసి, కమెడియన్ సత్య కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమాను భారీ స్థాయిలో సంయుక్తంగా నిర్మిస్తున్నారు. లెజెండరీ కంపోజర్ తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. వరుణ్ తేజ్ ? తమన్ కాంబోలో గతంలో వచ్చిన 'తొలిప్రేమ' సినిమా మ్యూజికల్‌గా పెద్ద హిట్ కావడంతో, ఈ సినిమాపై కూడా మ్యూజిక్ పరంగా భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న ఈ సినిమాను సమ్మర్ సీజన్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. గత కొంతకాలంగా వరుణ్ తేజ్‌కు సరైన కమర్షియల్ హిట్ పడకపోవడంతో, 'కొరియన్ కనకరాజు'తో ఆయన బలమైన కమ్‌బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. హారర్, కామెడీ, ఫాంటసీ అంశాలను మేళవిస్తూ రూపొందుతున్న ఈ సినిమా, వరుణ్ తేజ్ కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందేమో అన్న అంచనాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి.

## ఎక్కువ పారితోషికం
# వార్తల్లో నిజంలేదు

పబ్లిక్ లైఫ్ లో ఉండే తారలపై రూమర్లు తప్పవని నటి రష్మిక మందన్న చెప్పారు. కొన్ని రూమర్లు ఎంతగానో బాధిస్తాయని తెలిపారు. అయితే, రూమర్లు సృష్టించే వారు కేవలం వ్యూస్ తో వచ్చే డబ్బు కోసమే ఆ పని చేస్తారని రష్మిక అన్నారు. ఓ చిట్ చాట్ లో అభిమానుల ప్రశ్నలకు జవాబులిస్తూ రష్మిక పలు ఆసక్తికర విశేషాలను పంచుకున్నారు. "మీడియాలో, సోషల్ మీడియాలో వ్యూస్ కోసం కొంతమంది రూమార్లు సృష్టిస్తుంటారు.. నిజం చెప్పాలంటే ఆ వార్తలు కూడా ఎంతోమందిని పోషిస్తున్నాయి. అందుకే బతకనీ లెమ్మని వదిలేస్తా" అంటూ రష్మిక ఓ అభిమానికి జవాబిచ్చారు. 2016 నుంచి ఇప్పటివరకూ ఒకేలా పనిచేస్తున్నానని రష్మిక చెప్పారు. అన్ని భాషల్లో, అన్ని రకాల చిత్రాల్లోనూ నటించాలనేది తన కోరిక అని చెప్పుకొచ్చారు. భాషాపరమైన హద్దులు పెట్టుకోకుండా సినిమాలను ఎంచుకుంటున్నట్లు తెలిపారు. ఒక హీరోయిన్ గా ప్రేక్షకులకు వినోదాన్ని పంచడమే తన పని అని, అందరికీ నచ్చేలా వైవిధ్యమైన చిత్రాలు చేయడానికి ప్రయత్నిస్తుంటానని వివరించారు. ఇండస్ట్రీలో ఉన్నవారికి నెగెటివిటీ అనేది కామన్ అని రష్మిక చెప్పారు. నటులు అందరి పైనా ఎప్పుడూ ఏవేవో వార్తలు వస్తూనే ఉంటాయన్నారు. అయితే, ఏదో ఒకరోజు ప్రజలకు నిజం తెలుస్తుందనే ఉద్దేశంతోనే వాటిపై స్పందించడం లేదని వివరించారు. జీవితంలో జరిగిన ప్రతి విషయం నుంచి ఏదో ఒకటి నేర్చుకుంటూ ముందుకుసాగుతున్నానని తెలిపారు. ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం తీసుకునే నటి అంటూ తనపై వచ్చిన రూమర్లపై రష్మిక స్పందించారు. అది నిజమైతే బాగుండని తాను కూడా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. తాను హీరోయిన్ గా నటించే సినిమాల్లో ఐటెం సాంగ్ లు చేయడానికి సిద్ధమేనని చెప్పారు. ఇండస్ట్రీలోని ముగ్గురు డైరెక్టర్లు అడిగితే తాను హీరోయిన్ కాకున్నా సరే వారి సినిమాల్లో ఐటెం సాంగ్ లు చేయడానికి సిద్ధమని రష్మిక తెలిపారు. అయితే, ఆ డైరెక్టర్లు ఎవరనేది మాత్రం రష్మిక వెల్లడించలేదు.




# 100 కోట్ల క్లబ్‌లో 'అనగనగా ఒక రాజు'

యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి బాక్సాఫీస్ వద్ద మరోసారి తన సత్తా చాటారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'అనగనగా ఒక రాజు' చిత్రం కేవలం ఐదు రోజుల్లోనే రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం సృష్టించింది. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న విడుదలైన ఈ సినిమా, కంటెంట్ ఉన్న చిత్రాలకు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారని మరోసారి రుజువు చేసింది. స్టార్‌డమ్ కంటే కథకే ప్రాధాన్యత ఇచ్చే నవీన్, ఈ చిత్రంతో తన మార్కెట్‌ను అగ్రస్థాయికి తీసుకెళ్లారు.

తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్లిన ఈ చిత్రం వసూళ్లలోనూ అదే జోరు చూపించింది. మొదటి రోజే రూ. 22 కోట్ల గ్రాస్ సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. కేవలం మూడు రోజుల్లో రూ. 61.1 కోట్లు రాబట్టిన ఈ సినిమా, ఐదు రోజులు పూర్తయ్యేసరికి రూ. 100.2 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్టు నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా ప్రకటించింది. పెద్ద సినిమాల పోటీ మధ్యలోనూ నవీన్ సినిమా ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం విశేషం.

క్లీన్ కామెడీ, కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే భావోద్వేగాలతో దర్శకుడు మారి ఈ చిత్రాన్ని తెరకెక్కించిన తీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా నవీన్ పోలిశెట్టి తనదైన కామెడీ టైమింగ్, డైలాగ్ డెలివరీతో సినిమాకు ప్రాణం పోశారని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. 'ఇదే అసలైన పండగ సినిమా' అంటూ ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్ల నుంచి బయటకు వస్తుండటం ఈ సినిమా విజయానికి నిదర్శనంగా నిలుస్తోంది.



# అందరినీ ప్రేమించే తత్వం భారత్ సొంతం

## ఏఆర్ రహమాన్ వ్యాఖ్యలను విభేదించిన తస్లీమా నస్రీన్





తాను ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయని, మారిన అధికార సమీకరణాలు కూడా అందుకు ఓ కారణం కావొచ్చని ఆస్కార్ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఆ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ చేసిన వ్యాఖ్యలను బాలీవుడ్ ప్రముఖులతో సహా అందరూ ఖండిస్తున్నారు. తాజాగా సంచలన రచయిత తస్లీమా నస్రీన్ కూడా స్పందించారు. ఆమె తన ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్టు చేశారు.

ఏఆర్ రెహ్మాన్ మనోవేదనను ఆమె తప్పుపట్టారు. రెహ్మాన్ ముస్లిం వ్యక్తే అని, భారత్‌లో ఆయన ఓ ఫేమస్ వ్యక్తి అని, ఇతర ఆర్టిస్టులకన్నా ఆయన సంపాదన ఎక్కువే అని, బహుశా సంపన్న సంగీత దర్శకుడు అయి ఉంటారని, కానీ ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు రావడం లేదని రెహ్మాన్ ఫిర్యాదు చేస్తున్నారని ఆమె చెప్పారు. బాలీవుడ్‌లో షారూక్ బాద్‌షా అని, సల్మాన్, ఆమిర్, జావిద్ అక్తర్, షబానా అజ్మీ అందరూ సూపర్ స్టార్లే అని ఆమె తెలిపారు. సంపన్నులు, ఫేమస్ వ్యక్తులకు ఎక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఉండవని, ప్రాంతం ఏదైనా, కులం ఏదైనా, వర్గం ఏదైనా సమస్య ఉండదని తస్లీమా అన్నారు. కానీ నాలాంటి పేదలకు సమస్యలు ఉంటాయన్నారు. తాను హేతువాదినని, ఎక్కడకు వెళ్లినా సమస్యలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. కానీ ఏఆర్ రెహ్మాన్‌ను హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, క్రైస్తవులు, హేతువాదులు విశ్వసిస్తారని, ఆయన మీద జాలిపడే సందర్భం కాదు అన్నట్లు తస్లీమా నస్రీన్ అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613